

## అర్ధ శతకాలతో చెలరేగిన మార్ష్, పూరన్.. ఢిల్లీ ముందు భారీ లక్ష్యం

ఐపీఎల్ 18వ సీజన్‌లో పవర్ హిట్టర్లు చెలరేగిపోతున్నారు. క్రీజులోకి రావడమే ఆలస్యం బౌండరీలతో వీరంగం సృష్టిస్తున్నారు. సోమవారం వైజాగ్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్లు దంచేశారు. ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లతో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లను ఊచకోత కోశారు. దాంతో, లక్నో నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసింది. ఆది నుంచి ఢిల్లీ బౌలర్లను ఉతికారేసిన 8 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసింది. ఢిల్లీ క్యాపటిల్స్ బౌలర్లను ఉతికారేసిన ఓపెనర్ మిచెల్ మార్ష్(72.. నికోలస్ పూరన్(75)లు అర్ధ శతకాలతో భారీ స్కోర్‌కు బాటలు వేశారు. ఆఖర్లో డేవిడ్ మిల్లర్(27 నాటౌట్) సిక్సర్లతో విజృంభించి స్కోర్ 200 దాటించాడు.


మంగళవారం
హైదరాబాద్
25.03.2025

సంపుటి : 15 సంచిక: 196
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV

# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక


# పట్టపగలే నడిరోడ్డుపై లాయర్ దారుణహత్య



- చంపాపేట డివిజన్ లో ఘటన
- కక్ష పెంచుకొని కత్తితో దాడి చేసిన ఎలక్ట్రీషియన్
- పోలీసుల అదుపులో నిందితుడు

**చట్టం , చంపాపేట:** చంపాపేట డివిజన్ ఐఎస్ సదన్‌లో ఓ లాయర్ దారణహత్యకు గురయ్యాడు. సోమవారం ఉదయం అంబేద్కర్‌వాడలో న్యాయవాది ఇజ్రాయెల్‌ను దస్తగిరి అనే వ్యక్తి కత్తితో పొడిచి చంపేశాడు. అడ్వకేట్ ఇజ్రాయెల్ ఇంట్లో ఓ మహిళ కిరాయికి ఉంటున్నది. ఆమెను దస్తగిరి అనే ప్రైవేటు ఎలక్ట్రీషియన్ గతకొంతకాలంగా వేధిస్తున్నాడు. ఈ విషయమై బాధితురాలి తరఫున ఇజ్రాయెల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అతనిపై కక్షపెంచుకున్న దస్తగిరి.. అడ్వకేట్‌పై దాడిచేసి హత్యచేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.

**కక్ష పెంచుకొని.. కత్తితో దాడి..**

హైదరాబాద్ సంతోష్‌నగర్ పరిధిలోని న్యూ మారుతీ నగర్‌లో ఈ ఘటన జరిగింది. అడ్వకేట్ ఇజ్రాయిల్ ఇంట్లో అద్దెకు ఉండే ఓ మహిళను.. దస్తగిరి అనే ఓ ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ వేధింపులకు గురిచేశాడు. ఈ విషయాన్ని బాధిత మహిళ ఇజ్రాయిల్‌కు చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనపైనే ఫిర్యాదు చేస్తారా అని.. కక్ష గట్టిన దస్తగిరి అడ్వకేట్ ఇజ్రాయిల్‌పై కత్తితో దాడి చేసి హత్య చేశాడు.

**పోలీసుల అదుపులో నిందితుడు..**

మర్డర్ సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదుచేసి నిందితుడిన అదుపులోకి తీసుకున్నారు. పట్టపగలు అందరూ చూస్తుండగా ఈ దారుణం జరగడంతో.. స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వివరాలు అందినయ్

- నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
- 13 జిల్లాల్లో 64 మండలాల్లో 11,298 ఎకరాల్లో నష్టం
- పూర్తి నివేదిక అందగానే నష్టపరిహారం చెల్లిస్తం
- మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటన



**చట్టం , హైదరాబాద్:** రాష్ట్రంలో ఈనెల 21 నుండి 23 వరకు కురిసిన వడగళ్ల వానలకు జరిగిన పంటనష్టంపై ప్రాథమిక నివేదిక అందినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా రైతు వారీ సర్వే చేసి తుది నివేదిక రూపొందించాల్సిందిగా వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాలలో 64 మండలాలలో 11,298 ఎకరాలలో నష్టం జరిగినట్లు గుర్తించామన్నారు. దెబ్బతిన్న పంటల్లో 6670 ఎకరాలలో వరి, 4100 ఎకరాలలో మొక్కజొన్న, 309 ఎకరాలలో మామిడి ఇతర పంటలు ఉన్నట్లు వెల్లడించారు. పంటనష్టంపై పూర్తి నివేదిక అందగానే నష్టపరిహారం చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మరోవైపు రైతులు మండల వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలకు వచ్చి పంట పొలాలను పూర్తిగా పరిశీలన చేయాలని, నామమాత్రం సర్వే చేయవద్దని రైతులు సూచిస్తున్నారు. గతేడాదిలో వానాకాలంలో జరిగిన పంట నష్టానికి క్షేత్ర స్థాయిలో సక్రమంగా సర్వే చేయకుండా పైరవీలు చేసిన వారికే పరిహారం అందినట్లు, ఈసారి పంట నష్టపోయిన నిజమైన రైతులకు ఇవ్వాలని కోరుతున్నారు. అదే విధంగా పంట నష్టం జరిగిన దాంట్లో 33 శాతం కాకుండా పూర్తిగా పరిగణనలోకి తీసుకోవాలని, పరిహారం రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకు ఇవ్వాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. మొన్నటివరకు భూగర్భ జలాల అందక పంటలు ఎండి పోయిన రైతులు ఆవేదనలో ఉండగా, తాజాగా ఆకాల వర్షాలకు చేతికి వచ్చి పంట దెబ్బతినడంతో అన్నదాతలపై అప్పుల భారం పెరిగిపోతుందన్నారు. ప్రభుత్వం వెంటనే పెట్టుబడి సాయం కింద భరోసా పథకం పూర్తిగా అమలు చేసి పంట వేసిన రైతులకు రూ. 6వేలు ఖాతాలో జమ చేయాలని పేర్కొన్నారు.




# ఢిల్లీదే విజయం

- బాల్ బాల్ కు ఉత్కంఠ పోరు
- చివరి వరకు నువ్వా.. నేనా ఫైట్
- ఒక వికెట్ తేడాతో గెలిచిన ఢిల్లీ

**చట్టం:** విశాఖపట్నం: ఐపీఎల్ 18 సీజన్‌లో ఢిల్లీ బోణీ కొట్టింది. విశాఖపట్నం వేదికగా లఖ్‌నవూ సూపర్ జెయింట్‌స్‌తో ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఒక వికెట్ తేడాతో విజయం సాధించింది. 210 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దిల్లీ 19.3 ఓవర్లలో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. అశుతోష్ శర్మ (66*) అర్ధశతకంతో చెలరేగాడు. నిగమ్ (39), స్టబ్స్ (34) కీలక ఇన్నింగ్స్ ఆడారు. లఖ్‌నవూ బౌలర్లలో శార్దూల్, సిద్ధార్థ్, దిగ్వేశ్, బిష్ణోయ్ తలో 2 వికెట్లు తీశారు. అంతకుముందు లఖ్‌నవూ 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. అంతకుముందు లఖ్‌నవూ 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. మార్ష్ (72; 36 బంతుల్లో 6×4, 6×6), పూరన్ (75; 30 బంతుల్లో 6×4, 7×6) అర్ధశతకాలతో చెలరేగారు. దిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 3 వికెట్లు పడగొట్టగా.. కుల్‌దీప్ యాదవ్ 2, నిగమ్, ముకేశ్ కుమార్ చెరో వికెట్ తీశారు.

# ఘనంగా ముగిసిన అగ్నిగుండాలు



- ఉత్సవ విగ్రహాలతో అగ్నిగుండాలు దాటిన అర్చకులు
- శివనామస్మరణతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**చట్టం , కొమురవెల్లి:** కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చివరి ఆదివారం అర్ధరాత్రి దాటిన అనంతరం అగ్నిగుండాలను ఆలయ వర్గాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వీరశైవ ఆగమ శాస్త్ర ప్రకారం స్వామివారి ఆలయంలో పూజలు నిర్వహించిన అర్చకులు సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు ఉత్సవ విగ్రహాలు తీసుకువచ్చి అగ్నిగుండాల వద్ద పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఉత్సవ విగ్రహాలను పట్టుకుని అగ్నిగుండాలు దాటిన తర్వాత.. భక్తులు అగ్నిగుండాలు దాటి మొక్కులు చెల్లించుకున్నారు. అగ్నిగుండాల కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. దీంతో మూడు నెలలుగా సాగుతున్న బ్రహ్మోత్సవాలకు అగ్నిగుండాల ప్రవేశంతో ముగింపు పలికినట్లయింది.

# వేలంలో అన్ సోల్డ్.. బట్ తొలి ఓవర్లోనే రెండు వికెట్లు



**చట్టం:** ఐపీఎల్ 2025 సీజన్‌ను లక్నో సూపర్ జెయింట్స్ పేసర్ శార్దూల్ ఠాకూర్ ఘనంగా ప్రారంభించాడు. తొలి ఓవర్‌లోనే రెండు కీలక వికెట్లు తీసాడు. ఢిల్లీ క్యాపిటల్‌స్‌తో సోమవారం వైజాగ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో శార్ధూల్ ఠాకూర్.. ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే జేక్ ఫ్రేజర్ మెక్‌గర్క్(1)తో పాటు అభిషేక్ పోరెల్(0)ను పెవిలియన్ చేర్చాడు. దాంతో శార్దూల్ ఠాకూర్‌పై ప్రశంసల జల్లు కురుస్తోంది. వాస్తవానికి ఐపీఎల్ 2025 సీజన్‌లో శార్దూల్ ఠాకూర్ అన్‌సోల్డ్‌గా నిలిచాడు. అతన్ని కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపలేదు. దాంతో అతను ఇంగ్లండ్ వెళ్లి కౌంటీ క్రికెట్ ఆడాలనుకున్నాడు. ఎస్సెక్స్ టీమ్‌తో ఒప్పందం కూడా కుదుర్చుకున్నాడు. అయితే అతనికి ఐపీఎల్ 2025 సీజన్ అనూహ్య అవకాశం దక్కింది. లక్నో సూపర్ జెయింట్స్ ఎడమ చేతివాటం ఫాస్ట్ బౌలర్ మొహ్సిన్ ఖాన్ గాయపడటంతో అతని స్థానంలో శార్దూల్ ఠాకూర్‌కు అవకాశం దక్కింది. అతని బేస్ ప్రైజ్ రూ.2 కోట్లకు లక్నో జట్టులోకి తీసుకుంది. తొలి మ్యాచ్‌కు ముందే జట్టుతో కలిసిన శార్దూల్.. ఈ అవకాశాన్ని రెండు చేతులా అందిపుచ్చుకున్నాడు. తన ప్రదర్శనతో ఫ్రాంచైజీలకు దిమ్మతిరిగే షాకిచ్చాడు. భారత జట్టులోనూ చోటు కోల్పోయిన శార్దూల్ ఠాకూర్.. దేశవాళీ క్రికెట్‌లో మాత్రం నిలకడగా రాణిస్తున్నాడు. ముంబై జట్టు తరఫున రంజీ ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అదరగొట్టాడు. అయితే గాయాలతో బాధపడటంతో వేలంలో ఫ్రాంచైజీలు అతనిపై ఆసక్తి చూపలేదు. ఈ మ్యాచ్ ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవరల్లో 8 వికెట్లకు 209 పరుగుల భారీ స్కోర్ చేసింది. మిచెల్ మార్ష్(36 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్‌స్‌లతో 72), నికోలస్ పూరన్(30 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్‌స్‌లతో 75) విధ్వంసకర బ్యాటింగ్‌తో రాణించారు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(3/42) మూడు వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్(2/20) రెండు వికెట్లు పడగొట్టాడు. ముఖేష్ కుమార్, విప్రాజ్ నిగమ్, మిచెల్ స్టార్క్ తలో వికెట్ తీసారు.

# పరిహారం ప్రకటించాల్సిందే



- అకాల వర్షా లతో పంటలన్నీ పాడైనయ్
- ఎకరానికి రూ.30 వేల చొప్పన ఇవ్వాలి
- దెబ్బతిన్న పంటలతో అసెంబ్లీకి బీజేపీ ఎమ్మెల్యేలు
- రైతులను తక్షణమే ఆదుకోవాలని నిరసన

**చట్టం , హైదరాబాద్:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వానలతో జరిగిన పంట నష్టంపై అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. నష్ట పోయిన రైతులకు ఆదుకోవాలని బీజేపీ ఎమ్మెల్యేలు వర్షాలకు దెబ్బతిన్న మక్క కంకులు, మామిడికాయలతో సభకు వచ్చారు. దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.30 వేల చొప్పున సాయం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. శాసన సభను వేదిక చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. పోయిన బడ్జెట్ లో ఫసల్ బీమాకు నిధులు కేటాయించి.. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని అన్నారు. మరోవైపు పంట నష్టంపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. పంటనష్టంపై పూర్తి నివేదిక అందగానే నష్టపరి హారం చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా రైతు వారీ సర్వే చేసి తుది నివేదిక రూ పొందించాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు. 'ఈనెల 21 నుంచి 23 వరకు కురిసిన వడగళ్ల వానల ప్రభావంతో పంట నష్టంపై ప్రాథమిక నివేదిక అందింది. దీని ప్రకారం దాదాపు 13 జిల్లాల్లో 64 మండలాల్లో 11,298 ఎకరాల్లో నష్టం జరిగినట్లు అంచనా వేశారు. దెబ్బతిన్న పంటల్లో 6,670 ఎకరాల్లో వరి, 4, 100 ఎకరాల్లో మొక్కజొన్న, 309 ఎక రాలలో మామిడి, మిగలినవి ఇతర పంటలు ఉన్నాయి' అని తెలిపారు.


**కంకులు, మాడికాయలతో సభకు..**

బీజేపీ ఎమ్మెల్యేలు మొక్కజొన్న కంకులు, మామిడి కాయలతో అసెంబ్లీకి వచ్చారు. అకాల వర్షంతో నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అయితే మార్షల్స్ వారిని శాసనసభ ఆవరణలోనే అడ్డుకున్నారు. కంకులు, మాడి కాయలు సభలోకి అనుమతించలేదని స్పష్టంచేశారు. దీంతో బీజేపీ ఎమ్మెల్యేలకు, మార్షల్స్ కు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

# ఎమ్మెల్యేగా కేసీఆర్ మాకొద్దు

- శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయండి
- సిద్దిపేట నుంచి హైదరాబాద్ కు పాదయాత్ర చేపట్టిన గజ్వేల్ వాసులు
- సీఎం రేవంత్ రెడ్డిని కలిసి గవర్నర్ కు వినతిపత్రం అందజేత

**చట్టం , హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కు వ్యతిరేకంగా నియోజకవర్గ వాసులు పెద్ద ఎత్తున హైదరాబాద్ కు తరలివచ్చి తమ నిరసన తెలిపారు. కాంగ్రెస్ నేత నర్సారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో గజ్వేల్ వాసులు, కాంగ్రెస్ శ్రేణులు సిద్ధిపేట నుంచి పాదయాత్రగా హైదరాబాద్ చేరుకున్నారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. అసెంబ్లీకి రాని, నియోజవర్గం ప్రజలకు అందుబాటులో లేని కేసీఆర్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని వినతి పత్రం అందించారు. కేసీఆర్ కు వ్యతిరేకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు, వివిధ మండలాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడం అందరిని విస్మయానికి గురి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన అనంతరం వారంతా రాజ్ భవన్ కు బయలుదేరారు. కేసీఆర్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని గవర్నర్ కు వినతి పత్రం సమర్పించారు. ఇటీవల బీజేపీ ఆధ్వర్యంలో గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు ఆఫీస్ కు టూ లెట్ బోర్డు తగిలించి.. వాంటెడ్ గజ్వేల్ ఎమ్మెల్యే.. అంటూ తమ నిరసన తెలిపిన సంగతి తెలిసిందే. మొత్తం మీద కేసీఆర్ కు వ్యతిరేకంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చేపట్టిన కార్యక్రమాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



# గ్రూప్ 1 రీవాల్యుయేషన్ చేయాలి

- మూల్యాంకనం మొత్తం లోపభూయిష్టం
- 18 రకాల సబ్జెక్టులుంటే 12 సబ్జెక్టులతో పేపర్లు దిద్దించారు
- తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగింది
- హైకర్టులో పిటిషన్లు దాఖలు
- నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని టీజీపీఎస్సీని ఆదేశించిన కోర్టు




**చట్టం , హైదరాబాద్:** తెలంగాణలో నిర్వహించిన గ్రూప్ 1 పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలని గ్రూప్ 1 అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గ్రూప్ 1 మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. "18 రకాల సబ్జెక్టులుంటే 12 సబ్జెక్టుల నిపుణులతోనే పేపర్లను దిద్దించారు. 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో తెలుగు, ఇంగ్లీష్ మీడియం పేపర్లు మూల్యాంకనం చేయించారు. అలా చేయడం వల్ల మూల్యాంకనంలో నాణ్యత లోపించింది. తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగింది'' అని పిటిషనర్లు పేర్కొన్నారు. పిటిషనర్ల వాదనలు విన్న ధర్మాసనం.. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ)కి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# ఏలూరు కలెక్టరేట్ ముందు కోకో రైతుల ధర్నా..

- **కంపెనీలు కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం అన్యాయం**
- **కోకో రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యలు శరణ్యం.**
- **ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా**




**చట్టం, ఏలూరు :** కోకో గింజల కొనుగోళ్ళను కంపెనీలు నిలిపివేయడం వలన కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కోకో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. రైతులు వద్ద ఉన్న కోకో గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలంటూ కోకో రైతులు నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని స్పందన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారికి కోకో రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. గత నెల రోజులుగా కోకో రైతులు కోకో గింజలు కొనుగోలు,ధర సమస్యలపై రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నారని చెప్పారు. ఈ సమస్యలపై అధికారులు, ప్రభుత్వం కంపెనీలతో మాట్లాడినా కోకో గింజలు కొనుగోలు కంపెనీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఆన్ సీజన్ కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం అన్యాయమన్నారు. కోకో తోటలు కౌలుకు తీసుకున్న కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర ఇవ్వడం లేదన్నారు. వివరంగా నష్టపోయి అప్పులు పాలు అవుతున్న కోకో రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తగిన పరిష్కారం చూపకుండా మరింత ఆలస్యం చేస్తే కోకో రైతులు మరింతగా నష్టపోతారని చెప్పారు. కంపెనీలు రైతులను భయపెట్టి రోజురోజుకీ ధర తగ్గించి వేస్తున్నాయని చెప్పారు. కిలో కోకో గింజలకు గత నెల రోజుల క్రితం రూ.650 ఉంటే ఆధరను రూ 550,ఆపై రూ. 500 తగ్గించి వేస్తూ రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆన్ సీజన్ గింజలను రూ. 200 నుండి రూ. 240 కే కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. కిలో కోకో గింజలకు రూ.900 ధర కల్పించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వమే రంగంలోకి దిగి కోకో రైతుల వద్ద ఉన్న కోకో గింజలను వెంటనే కొనుగోలు చేయాలని, ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజలు దిగుమతులు నిలుపుదల చేయాలని కోరారు. కోకో గింజలకు కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు. ఉద్యాన శాఖ నుండి రావాల్సిన సబ్సిడీ బకాయిలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కొబ్బరి రైతు సంఘం ఉపాధ్యక్షులు మున్నంగి సుబ్బారెడ్డి, పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం పరిధి ఆయిల్ పామ్ రైతు సంఘం అధ్యక్షులు ఉండవల్లి వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గుడిబండి వీర రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కోనేరు సతీష్ బాబు వివిధ మండలాల నుండి వచ్చిన కోకో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలు అమలు చేయాలని మహిళల నిరసన



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీలు అమలు చేస్తామని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆరోపిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మహిళా బీడి కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం, గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఆరు గ్యారంటీలో భాగంగా మహిళా బీడీ కార్మికులకు 4000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, సాధారణ మహిళలకు 2500 పెన్షన్ ఇవ్వాలని, అలాగే సిలిండర్ సబ్సిడీ అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు నిలువునా ముంచారన్నారు. హామీలు అమలు చేయకుండా కాలయాన చేస్తున్నారని, సిలిండర్ సబ్సిడి రావడం లేదని మొత్తం డబ్బులు కట్టి తీసుకోవలసి వస్తుందన్నారు. నేరుగా 5వందలకే సిలిండర్ ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ఎజెన్సీలకు డబ్బులు చెల్లిస్తున్నామని చెబుతుందని, మరోవైపు ఏజెన్సీ వారు డబ్బులు రాలేదని తమ అకౌంట్ లో సబ్సిడి డబ్బులు జమ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డబ్బులు ఎటుపోయాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, బోయిన్పల్లి మహిళా బీడీ కార్మికులు, సంభగంగా జమున, సందరగిరి అనిత, సందరగిరి లావణ్య, పోతర్ల రాధా, బొజ్జరేఖ, కడారి నిర్మల, ఎడపల్లి పవిత్ర, పార్లపల్లి లలిత, ఆకుల రజిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గడ్డ పై తెనుగొల్ల తొలి పండగ ఉగాది



**చట్టం ఎల్లారెడ్డి :** తెలంగాణా ప్రాంతంలో మూలవాసులైన తెనుగొల్లు (ముదిరాజులు) యేట చైత్ర మాసంలో తొలి రోజుల్లోనే, ఘనంగా జరుపుకునే పండగ "ఉగాది పండగ"అని కామారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ అన్నారు. ఆదిమకాలం తొలి యుగాలలో మొదలైన"యుగాది కాల క్రమేనా "ఉగాది"సంబరాలుగా తెనుగు నోట "ఉగాది పండగ"గా స్థిర పడింది. తెనుగు కొత్త సంవత్సరంలో కొత్త దుస్తువులు ధరించి ప్రకృతి అందాల నడుమ ఉన్న సహజ సిద్ధమైన వేప పువ్వు, బెల్లం, పచ్చి మామిడికాయ, కొత్త చింతపండు, ఉప్పు, పచ్చిమిర్చి (తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు) లతో షడ్రుచుల పచ్చడిని తయారు చేసి "అందరూ పంచుకుని తాగి అనంతరం ఒకరినొకరు అలై బలై" లతో ఆలింగనం చేసుకుని ఊరంతా పండగ సంబరాన్ని నిర్వహించాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రాచుర్యం ఉన్న బహుజన పండగ ఉగాది పండగని తెలంగాణ, మూలవాసులలైన ముదిరాజ్ జాతి బిడ్డలు ఘనంగా జరుపుకుంటున్నామని ముదిరాజ్ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తోనే పల్లె పల్లెల్లో "పెద్దమ్మ తల్లి నుదుటి పై వున్న బండారు (కుంకుమ) & కాళ్ళకి వున్న పసుపు రంగులతో కూడిన జండాను" ఎగుర వేసి సామూహిక పచ్చడి, కార్యక్రమాన్ని నిర్వహించి ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఊరంతా శుభాకాంక్షలు చెప్పుకోవాలని పిలుపునిచ్చారు. ఇది మన సంస్కృతి సాంప్రదాయాలకు స్పష్టంగా అద్దం పట్టే పండగా అని డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ వివరించారు. ఈ కార్యక్రమంలో యువకులు మహిళలు, సంఘం పెద్ద మనుషులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.


## ఈనెల 27వ తేదీన ముఖ్యమంత్రి పోలవరం పర్యటన

- **సిఎం పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు**
- **ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**




**చట్టం.ఏలూరు / పోలవరం :** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబునాయుడు ఈనెల 27వ తేదీన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పరిశీలన చేసేందుకు విచ్చేయుచున్న దృష్ట్యా ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సోమవారం ప్రాజెక్ట్ సైట్ లో పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ సమావేశపు హాలులో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించేందుకు పోలవరం విచ్చేస్తారని, ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులందరూ పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులలో డయాఫ్రమ్ వాల్, అప్పర్ కాఫర్ డాం, లోయర్ కాఫర్ డాం, గ్యాప్ 1, గాప్ 2, వైబ్రో కంప్రెషన్, తదితర పనులను పరిశీలించే అవకాశం ఉందన్నారు. అనంతరం అధికారులతో సమీక్షిస్తారన్నారు.

## నూతన గ్రంథాలయం ఏర్పాటు చేయాలి



**చట్టం న్యూస్ మోస్రా / వర్ని :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని ఈరోజు భారతీయ జనతా పార్టీ బాన్సువాడ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో గల తాత్కాలిక గ్రంథాలయంలో విద్యార్థుల కోసం కూల్ వాటర్ ట్యాంక్ మరియు చదువుకోవడానికి అనుకూలంగా ఉండే 20 కుర్చీలు మరియు 20 ప్యాడ్స్ వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గార్గే మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి సహాయ సహకారాలు అవసరమున్న ముందుండి ఆదుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది మరియు గత ప్రభుత్వంలోనే నూతన గ్రంథాలయ భవనం నిర్మాణం కొరకు, మౌలిక వసతుల కొరకు 60 లక్షల రూపాయలను ప్రభుత్వం సాంక్షన్ చేసిన స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆ నిధులను సద్వినియోగపరచుకోలేదు కావున ఇప్పటికైనా అధికారులు ఆ నిధుల విడుదల గురించి ప్రయత్నం చేసి విద్యార్థులకు నూతన గ్రంథాలయాన్ని నిర్మించి ఇవ్వాలని కోరారు లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తుప్తి శివప్రసాద్, సీనియర్ నాయకులు ర్యాల మోహన్ రెడ్డి, అర్సపల్లి సాయిరెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ దావుగారి డాకయ్య, మాజీ మండల అధ్యక్షులు ముత్యాల సాయిబాబా, బీర్కూరు మండల అధ్యక్షులు హాయ్ కిరణ్, రాజాసింగ్, ప్రధాన కార్యదర్శి బోడ లక్ష్మణ్, మాజీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు నాంపల్లి శ్యామ్ కుమార్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ ను ఢీకొని ఉద్యోగి మృతి



**చట్టం, బాసర :** 33kv విద్యుత్ సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న ప్రమోద్ సోమవారం డివైడర్ను ఢి కొని అక్కడక్కడే మృతి చెందాడు. బాసర ఆలే క్షేత్రం నుండి రెండవ ఆర్చి వద్ద ఈ సంఘటన జరిగింది. ఎస్సై గణేష్ వివరాలు ప్రకారం తోటి స్నేహితుల వివరాల ప్రకారం ప్రమోద్ బాసర సబ్ స్టేషన్ లో సబ్ స్టేషన్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అనుకోకుండా మృత్యు కబళించి ప్రమోద్ మరణించడంతో బాసర సబ్ స్టేషన్ అధికారులు వారి మరణ వార్త విని జీర్ణించుకోలేక పోయారు.

## గ్రామస్తుల హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యే



**చట్టం ఎల్లారెడ్డి :** నాగిరెడ్డిపేట మండలం రాఘవపల్లి, బెజుగం చెరువు తండా గ్రామస్థులు గత కొన్ని ఏళ్లుగా రోడ్డు సమస్యతో ఇబ్బంది పడుతున్నామనీ, గత పాలకుల వద్ద ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని తండా వాసులు వాపోయారు. మదన్మోహన్ ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే రాఘవపల్లి, బెజుగం చెరువు తండా గ్రామాల రోడ్డు సమస్య కొరకు కృషి చేస్తాను అని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మాట ప్రకారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రాఘవపల్లి గ్రామస్థుల సమస్యను గుర్తించి, MGNREGS నిధుల నుండి రూ.10 లక్షల నిధులను, బెజుగం చెరువు తండా సీసీ రోడ్ నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేశారని హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణ పనులు కుడా వెంటనే ప్రారంభించారన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రాఘవపల్లి, బెజుగం చెరువు తండా గ్రామస్థులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని, గ్రామస్తుల చిరకాల వాంఛ నెరవేర్చినందుకు రాఘవపల్లి మరియు బెజుగం చెరువు తండా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికుల సంక్షేమానికి పెద్ద ఎత్తున పథకాలు


- **ఏపీలో 83,29,407 మంది అసంఘటిత కార్మికులు.**
- **ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి.**



**చట్టం. ఏలూరు :** అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభ కరంద్లాజే సోమవారం సమాధానం ఇచ్చారు. కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ eshram.gov.in పోర్టల్ ను 2021 ఆగస్టు 26న ప్రారంభించి, అసంఘటిత కార్మికుల సమగ్ర వివరాలను ఆధార్ తో అనుసంధానం చేసిందని, అసంఘటిత కార్మికులకు స్వీయ అనుమతితో యూనివర్సల్ అకౌంట్ నంబర్ రిజిస్టర్ చేసుకునే వెసులుబాటు కల్పించినట్లు కేంద్ర మంత్రి బదిలిచ్చారు. 2025 మార్చి3 నాటికి ఆంధ్రప్రదేశ్ లో 83,29,407 మంది, దేశవ్యాప్తంగా 30.71 కోట్ల మంది అసంఘటిత కార్మికులు ఈశ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అసంఘటిత కార్మికుల సంక్షేమం ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్‌ధన్, బీడీ, సినీ, నాన్ కోల్ గనుల కార్మికుల సంక్షేమం, ఆరోగ్య సంరక్షణకు ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం, జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ఒక దేశంఒక రేషన్ కార్డు పథకం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన,మహాత్మా గాంధీ బుంకర్ బీమా యోజన, దీన్ దయాళ్ అంత్యోదయ యోజన, పీఎం స్వనిధి, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇవే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం నిర్దిష్ట పథకాలను అమలు చేస్తున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. అసంఘటిత కార్మికులకు అవగాహన కల్పించడానికి కాలానుగుణ సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం, స్టేట్ కామన్ సర్వీసెస్ సెంటర్ అధిపతులతో నిరంతర సమావేశాలు, అవగాహన శిబిరాలను నిర్వహించడం, నమోదును సులభతరం చేస్తున్నట్లు కేంద్రమంత్రి స్పష్టం చేశారు.

## హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు "జ్ఞానపీఠ్" అవార్డు

- **అభినందనలు తెలిపిన కంకణాల...**





**చట్టం భీంగల్ :** ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లా 59వ జ్ఞానపీఠ్ పురస్కారానికి ఎంపిక ప్రముఖ కవి, చరిత్రకారుడు కంకణాల రాజేశ్వర్ వెల్లడి ప్రముఖ హిందీ రచయిత, కవి, వ్యాసకర్త, కథా రచయిత, నవలా రచయిత వినోద్ కుమార్ శుక్లా (88) 59వ జ్ఞానపీఠ పురస్కారానికి ఎంపికయ్యారని ప్రముఖ కవి, చరిత్ర కారుడు కంకణాల రాజేశ్వర్ సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ... 2024 ఏడాదికి సంబంధించిన జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిందని అన్నారు. చత్తీస్ గడ్ రాష్ట్రంలోని రాజ్ నంద్ గావ్ కు చెందిన వినోద్ కుమార్ శుక్లా అత్యున్నత సాహిత్య పురస్కారాన్ని అందుకున్న మొదటి రచయిత శుక్లానే కావడం విశేషం అని అన్నారు. భారతీయ సాహిత్యానికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా జ్ఞానపీఠ్ అవార్డును అందజేస్తారని వివరించారు. 1961లో ఏర్పాటైన ఈ పురస్కారాన్ని దేశంలోనే అత్యున్నత సాహిత్య గౌరవంగా పరిగణిస్తారని అన్నారు. శుక్లా ఈ అవార్డుకు ఎంపికైన 12వ హిందీ రచయిత కావడం గమనార్హం. ఈ శుభ సందర్భంగా వినోద్ కుమార్ శుక్లాకు అభినందనలు.ఈ పురస్కారం కింద 11 లక్షల నగదు, సరస్వతి కాంస్య విగ్రహాన్ని అందజేస్తారని అన్నారు. హిందీ సాహిత్యం విలక్షణమైన రచన శైలికి శుక్లా చేసిన అద్భుతమైన కృషికి గాను ఈ అవార్డు వరించిందని, 1999లో తన"దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతి థి" గ్రంథానికి సాహిత్య అకాడమీ అవార్డు వరించిందని అన్నారు. తెలుగులో కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డి, రావూరి భరద్వాజాలు జ్ఞానపీఠ అవార్డును దక్కించుకున్నారని అన్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నికతో దేశాభివృద్ధి



**చట్టం, భైంసా :** ఒకే దేశం ఒకే ఎన్నిక ఎన్నికతో ప్రజలపై ఆర్థిక భారం పడకుండా దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రోగ్రాం అధికార ప్రతినిధి పైడిపల్లి గంగధర్, ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రోగ్రాం జిల్లా కోకన్వీనర్ చిన్నారెడ్డి అన్నారు. సోమవారం బైంసా పట్టణంలోని ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో బిజెపి మండల నాయకులతో కలిసి వర్క్ షాప్ ను నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. దేశవ్యాప్తంగా పలు దఫాలుగా ఎన్నికలు రావడంతో ఎలక్షన్ కోడ్ పేరుతో ప్రజాసేవకు ఆటంకం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి గ్రామంలో నలుగురు గుమి గూడిన చోట రచ్చబండలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సుస్థిరపాలన అందించాలంటే ఒకే దేశం ఒకే ఎన్నికతోనే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం మండల కన్వీనర్ గా ఎన్నికైన సాయినాథ్, పట్టణ కన్వీనర్ గా ఎన్నికైన దిలీప్ ను శాలవాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్, భైంసా పట్టణ బిజెపి అధ్యక్షులు మల్లేష్, మండల అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, మాజీ కౌన్సిలర్ గౌతం పింగ్లే, నాయకులు భూమేష్, బండారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ కు ఎస్సి విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకం ద్వారా అర్హులైన ఎస్సి విద్యార్థుల ఉన్నత చదువుల కోసం అందిస్తున్న ఆర్థిక సహాయం కోసం వికారాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులముల అబివృద్ధి అధికారి యన్. మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం అర్హులైన విద్యార్థులు నేటి నుండి మే 19 వరకు https://telanganaepass.cgg.gov.in వెబ్సైటు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అమెరికా, కెనడా, జర్మని, యు.కె, సింగపూర్, జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాలలో ఉన్నత చదువుల కోసం వెళ్ళే వారికీ షెడ్యూల్డ్ కులముల అబివృద్ధి శాఖ రూ.20.00 లక్షల స్కాలర్ షిప్ ను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు డిగ్రీ (సాంకేతిక మరియు వృత్తి పరమైన కోర్సులలో) ఉత్తీర్ణులై ఉండాలి. అలాగే GRE, GMAT లేదా TOFEL, IELTS పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. ఓవర్సీస్ స్కాలర్ షిప్ కు దరఖాస్తు చేసుకునే వారి కుటుంబ ఆదాయం ఏడాదికి రూ 5.00 లక్షల లోపు ఉండాలి. ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే దరఖాస్తు చేసుకునేదుకు అవకాశం ఉంటుంది. ఎంపికైన విద్యార్థులకు వన్ వే ఎకనామిక్ విమాన టికెట్ , వీసా చార్జీలు మంజూరు చేయడం జరుగుతుంది. పైన తెలిపిన వివరాలు అర్హులైన ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని షెడ్యూల్డ్ కులముల అబివృద్ధి అధికారి శ్రీ యన్. మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కోసం షెడ్యూల్డ్ కులముల అబివృద్ధి అధికారి కార్యాలయం రుమ్. నెంబరు F10, సామూహిక జిల్లా కార్యాలయాల సముదాయం, వికారాబాద్ నందు సంప్రదించాలన్నారు.

## ప్రజా ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి

- **ప్రజావాణికి 116 ఫిర్యాదులు**
- **జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్**



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 116 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు, ఇరిగేషన్, భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ప్రజా ఫిర్యాదు లను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్( రెవిన్యూ,) (స్థానిక సమస్తలు ) సుదీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, సెక్షన్ సూపరింటెండెంట్లు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకు వందనం




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని నారాయణ పాఠశాలలో సోమవారం రోజు అమ్మకు వందనం అనే కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రజని కుమారి తెలిపారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి, వారి గొప్పతనాన్ని తెలిపారన్నారు. నారాయణ విద్యాసంస్థలు చదువుతో పాటు తల్లిదండ్రుల ప్రాముఖ్యతను తెలిపే కార్యక్రమాలను నిర్వహిస్తున్ననందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. జిఎం గోపాల్ రెడ్డి, డిజిఎం రమణరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఏజిఎం శివాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆడినేటర్స్ నరేష్, డీన్ సందీప్, ఏఓ.నవీన్, పాఠశాల ఉపాధ్యాముని, ఉపాధ్యాయులు పాల్గోనారు.




# బెట్టింగ్ యాప్ ఓనర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

చట్టం, హైదరాబాద్ : సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు ఈ మధ్యకాలంలో తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ మాఫియా విస్తృతంగా పెరిగాయని అన్నారు. అనేకమంది మధ్యతరగతి యువత ఈజీ మనీకి అలవాటుపడి ఈ బెట్టింగ్ ఊబిలో పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత ఈ యాప్స్ వలన పెద్ద మొత్తంలో డబ్బు కోల్పోయి ఆర్థికంగా, మానసికంగా క్రుంగిపోయి ఆత్మహత్యలు చేసుకున్నారని దాని కారణంగా వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాపోయారు. ఈ మధ్య ఒక మీడియా పత్రికలో ఒక మాజీ మంత్రి ప్రమేయంతో ఈ యాప్స్ నిర్వాహణ జరిగిందని వస్తున్న కథనాలపై విచారణ జరపాలన్నారు. ప్రభుత్వం కేవలం కొందరు ప్రమోటర్లకు నోటీసులు పంపి కేసులు బుక్ చేసి చేతులు దులుపుకోవడానికే పరిమితం కాకుండా అసలైన దోషులను గుర్తించి ముఖ్యంగా యాప్ ఓనర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. దోషులను వదిలేస్తే వేల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని గతంలో డ్రగ్స్ కేసు నిరుకార్చినట్టు కాకుండా ఈ బెట్టింగ్ మాఫియా పై పూర్తి స్థాయి విచారణ జరపాలని దోషులు ఎంతటి వారినైనా ఉపేక్షిచకుండా చర్యలు తీసుకొవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ OTS (వన్ టైం సెటిల్మెంట్) ద్వారా ఆస్తిపన్ను బకాయిలపై 90% వడ్డీ మాఫీ కల్పిస్తూ, ప్రిన్సిపల్ అమౌంట్ + 10 శాతం వడ్డీ చెల్లిస్తే పూర్తిగా పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించి ఈ పథకం ద్వారా GHMC ₹300₹500 కోట్లు ఆదాయం సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది అన్నారు. కానీ తెలంగాణలోని 13 మునిసిపల్ కార్పొరేషన్లకు కూడా ఏలాంటి వెసులుబాటు కల్పించలేదని నిజామాబాదు వంటి కార్పొరేషన్లకు కూడా ఆస్థిపన్ను వడ్డీ మాఫీ వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేసారు.

## పశువుల ఆరోగ్య సంరక్షణ శిబిరం



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రంలో సోమవారం రోజు ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశువుల ఆరోగ్య సంరక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 23 గేదెలకు, 20 దూడలకు, 40 మేకలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ, పశువుల ఆరోగ్య సంరక్షణ రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య శిబిరాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పశు వైద్యాధికారి డా. సందీప్ రెడ్డి, పశువుల పరిరక్షణ, వ్యాధుల నివారణ, సరైన ఆహారం అందించడంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠం జీవన్, డైరెక్టర్లు మల్లారెడ్డి, శేఖర్, రవి, అమృతరావు, ఆలూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, ఇతర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఆరు లక్షల విరాళం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సోమవారం నాడు ముదిరాజ్ సంఘం పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ గాజం మచ్చందర్, వైస్ చైర్మన్ బోండ్ల సుమన్ అధ్యక్షతన పెద్ద బజార్ సంగం అధ్యక్షులు బోండ్ల సంతోష్, రాజారాం నగర్ సంఘం అధ్యక్షులు ఈర్ల రవి, ఆలయ కమిటీ సభ్యులు సంఘం పెద్ద మనుషులు గాజం రవీందర్, వారి సతీమణి గాజం గంగామణి, వారి తండ్రి గాజం గంగారాం, గజం మహేందర్ లను వారి నివాసంలోమర్యాదగాపూర్వకంగా కలిశారు. ఆలయ నిర్మాణ పనులకై వారి సహకారాన్ని కోరగా వారు పెద్ద మనసుతో స్పందించి 6,00,000. అక్షరాల ఆరు లక్షల రూపాయలు ఆలయ నిర్మాణానికి అందజేశారు. మున్ముందు ఆలయ నిర్మాణానికి ఎలాంటి అవసరం ఉన్నా సహాయం ఉంటుందని ఆయన పెద్ద మనసుతో హామీ ఇచ్చారు. ఇంతటి మహా కార్యక్రమానికి ఆయన మొదట్లోనే పెద్ద సహకారాన్ని అందించడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద బజార్, రాజారాం నగర్ ఆర్మూర్ సంఘ పెద్దలు మందుల కిషన్, జక్కం విట్టల్, జక్కం పోశెట్టి, సుంకరి మోహన్, జక్కం శేఖర్, జక్కం భూమన్న పోస్ట్, జంగిడి నడిపి భోజన్న, పిట్ల పోశెట్టి, మందుల గంగాధర్, మందుల బాలు, సుంకరి రవి. జంగిడి పెద్ద భోజన్న. సంబడి కుమార్. పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, క్యాషియర్ మందుల బాలానంద, ఈర్ల లింగం, బోండ్ల గోపి, సైదు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ వేదికగా బిచ్కుందను మున్సిపాలిటీగా ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు ....



**చట్టం జుక్కల్:** రాష్ట్రంలో కొత్తగా ఆరు మున్సిపాలిటీలను చేస్తున్నట్లు ఈరోజు మంత్రి శ్రీధర్ బాబు గారు అసెంబ్లీలో ప్రకటించారు.. అందులో జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండల కేంద్రాన్ని కూడా మున్సిపాలిటీగా చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు హర్షం వ్యక్తం చేస్తూ, తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీ లేని ఏకైక నియోజకవర్గం జుక్కల్ నియోజకవర్గం అని చెప్పారు.. నియోజకవర్గంలో మొట్ట మొదటిగా బిచ్కుందను మున్సిపాలిటీ చేస్తూ.. జుక్కల్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు..

## మెదక్ భవిత కేంద్రమునకు విద్యుత్ వెలుగులు




**చట్టం మెదక్ ప్రతినిధి :** చైర్పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ.లక్ష్మి శారద ఆదేశాల మేరకు, జిల్లా సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మెదక్ CH.జితేందర్ మెదక్ లోని భవిత కేంద్రంను సందర్శించి న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఆ సమయంలో భవిత కేంద్రం నందు పాత బకాయిలు చెల్లించనందున భవిత కేంద్రమునకు విద్యుత్ కనెక్షన్ గతంలో తీసివేయబడింది. ఈ విషయం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మెదక్ విన్నవించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మెదక్ చొరవతో భవిత కేంద్రమునకు విద్యుత్ కనెక్షన్ తిరిగి ఇవ్వడం జరిగింది. అందువల్ల భవిత కేంద్రం తరపున జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మెదక్ ధన్యవాదాలు తెలిపారు.

## 40 మంది ఆశా వర్కర్ల అరెస్టు



**చట్టం మెదక్ ప్రతినిధి :** నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్ జిల్లా ఇందల్ వాయి, సిరికొండ నుండి సి.ఐ.టి.యు పిలుపు మేరకు చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్న ఆశా వర్కర్లను తూప్రాన్ పట్టణ 44వ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన టోల్ ప్లాజా వద్ద ఎస్.ఐ శివానందం ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేసి దాదాపు 40 మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అనంతరం వారిని తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు తరలించి సాయంత్రం స్వంత పుచిక పై విడుదల చేసి వారి స్వగ్రామాలకు పంపించారు. సీఐటీయూ పిలుపు మేరకు ఆశా వర్కర్లు హైదరాబాద్ తరలి వెళ్తుండడంతో వాహనాల తనిఖీ చేపట్టారు. మరి కొంత మంది ఆశా వర్కర్లను గుర్తించి వెల్దుర్తి, శివంపేట పోలీస్ స్టేషన్లకు తరలించారు. సాయంత్రం వారిని స్వంత పుచ్చిక పై విడుదల చేసి తిరిగి వారి స్వంత ఉర్లకు పంపించారు.



## ఘనంగా పల్లకి సేవ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నవనాథ సిద్ధుల గుట్టపై సోమవారం రోజు అత్యధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి నవనాథ సిద్ధేశ్వరునికి పంచామృతలతో విశేష అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం గుట్టపైగల దత్తాత్రేయ స్వామి, దుర్గామాత, అయ్యప్ప స్వామి, ఆంజనేయస్వామి, ఎల్లమ్మ తల్లి ఆలయాలలో పూజలు నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ నందీశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో రామాలయం నుండి కోనేరు వరకు భక్తి పాటలు నృత్యలు చేస్తూ స్వామివారి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న పూజ నిర్వహించి దాదాపు పదివేల మందికి పైగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అలాగే దూర ప్రాంతాల నుండి విచ్చేస్తున్న భక్తులకు సౌకర్యార్థం గుట్టపైన కాటేజీల నిర్మాణం కొనసాగుతుందని భక్తులు ఇట్టి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ వారు సూచించారు. ఎవరైనా విరాళాలు ఇవ్వాలనుకున్నవారు దాతలు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ గ్యాస్ సుమన్, పిసి గంగారెడ్డి, కోడిగెల మల్లయ్య, ప్రొద్దుటూరు చరణ్ రెడ్డి, జిమ్మీ రవి సంధ్య, బట్టు శంకర్, కొంతం మంజుల మురలీధర్, చందేసి శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్, హజారి సతీష్, అలిశెట్టి నరేష్, రామా గౌడ్, సిద్ధులగుట్ట సేవా సమితి, భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కలెక్టర్


- **ప్రజావాణికి 85 దరఖాస్తులు**
- **అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**చట్టం, మెదక్ ప్రతినిధి :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రజావాణికి 85 దరఖాస్తులు వచ్చాయి. సమీకృత జిల్లా కార్యాలయాలసముదాయంలోనిఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు వచ్చిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ధరణి సమస్యలు 30, పెన్షన్03, ఇందిరమ్మ ఇల్లు03, ఉద్యోగ ఉపాధి పై02, ఇతర సమస్యలు47 మొత్తం ఈరోజు 85 దరఖాస్తులు ప్రజల నుంచి అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భాగవత సప్తాహం

- **బ్రహ్మశ్రీ బుర్ర భాస్కర శర్మ చే పారాయణం**



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో అభినవ శుక బ్రహ్మశ్రీ బుర్ర భాస్కర శర్మ గారిచే కొనసాగుతున్న భగవత సప్తాహం కార్యక్రమంలో 5 వ రోజు శ్రీకృష్ణ అవతారంలో భాగంగా ఈరోజు ఉదయం శ్రీకృష్ణుని జననము అత్యంత రసవత్తరంగా వివరించడం జరిగింది. అవతరించిన బాల శ్రీకృష్ణ పతమాత్మని ఒక గంపలో వాసుదేవునివలె ఎత్తుకొని కోలాటంతో మహిళల నృత్యాలతో అంగరంగ వైభవంగా వేదికమీదికి తీసుకోని వచ్చి ఊయలలో పవలింప సేవ చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 500 మంది భక్తులు పాల్గొని తలమయత్వం చెందడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు కొత్త సురేష్, నీలి కాశీనాథమ్, అల్లాడి ప్రవీణ్, ఇందూరి సత్యం, కొత్త సుధీర్, అల్లాడి మహేష్, తునికి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్జాపూర్ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గా రామ్ పటేల్



**చట్టం మద్నూర్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ మద్నూర్ మండలం రాష్ట్ర సరిహద్దు ప్రసిద్ధిగాంచిన సల్బత్పూర్( మిర్జాపూర్) ఆంజనేయస్వామి ఆలయ కమిటీ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆమోదించబడింది పెద్ద శంకర్ గా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామ్ పటేల్ కు చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది మిర్జాపూర్ ఆలయము మూడు రాష్ట్రాలు తెలంగాణ మహారాష్ట్ర కర్ణాటక సరిహద్దు గ్రామంలో ఉండడంతో మిర్జాపూర్ ఆలయానికి ఆయా రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి దైవ దర్శనం చేసుకోవడం జరుగుతుంది అలాంటి ప్రసిద్ధమైన ఆలయ పాలక కమిటీ చైర్మన్ సభ్యులను ఎన్నుకోవడంతో ఉమ్మడి మండలాల వాసులు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది ఆలయ కమిటీ చైర్మన్ గా రామ్ పటేల్ ఎన్నిక కావడం తో బంధు మిత్రులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.ఆలయ చైర్మన్ రామ్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర సరిహద్దు ప్రసిద్ధమైన ఆలయ కమిటీ అభివృద్ధి జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు సహాకారం తో ఆలయ అభివృద్ధి కి కృషి చేసి భక్తులకు అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మీర్జాపూర్ ఆలయ పాలక కమిటీ సభ్యుల వర్గం ఈ విధంగా ఉన్నది. 1 రామ్ పటేల్ ఆలయ కమిటీ చైర్మన్, 2) ఉష్కల్వార్ శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యుడు. 3) తోటవార్ నాగనాథ్ సభ్యుడు, 4) ఇంగులే కుషాల్ రావు సభ్యుడు, 5) పండరి పటేల్ సభ్యుడు, 6) కాకాని కైలాష్ సభ్యుడు, 7) సత్యనారాయణ సభ్యుడు, 8) లక్ష్మి బాయి ను నియమించడం జరిగింది.

## నామకరణ మహోత్సవంలో మాజీ మున్సిపల్ చైర్మన్



**చట్టం ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన "పబ్బ ప్రణయ్ కుమార్తె" నామకరణ మహోత్సవ కార్యక్రమం పట్టణ కేంద్రంలోని JSR ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి "మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్య నారాయణ" హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఆయనతోపాటు TVS షోరూం యాజమాన్యులు ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## ఆపద్బాంధవుడు మాజీ మున్సిపల్ చైర్మన్



**చట్టం ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన "గాదె కాశిరాం" గడ్డి మందు తాగిన విషయమై చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని సదరు బాధితుడిని పరామర్శించి, ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడారు మెరుగైన వైద్యం కొరకు ఎల్లారెడ్డి పేట ఆసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పడం జరిగిందని, వెంటనే సదరు బాధితున్ని దగ్గరుండి అంబులెన్స్ లో ఎల్లారెడ్డి పేట ఆసుపత్రికి తరలించారు. ఆయనతో పాటు బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీ బాలయ్య, మాజీ వార్డు మెంబర్ నెల్లి సాయిలు, గాదె వెంకట్, బాధిని దుర్గయ్య తదితరులు ఉన్నారు.

## సిపిని కలిసిన తెలంగాణ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** బదిలీపై నిజామాబాద్ జిల్లాకు వచ్చినటువంటి కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్యని సోమవారం నిజామాబాద్ జిల్లా పి ఆర్ టి యు తెలంగాణ అధ్యక్షులు సోడి కృపాల్ సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి స్వాగతం, ముందస్తు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపినట్టు ఒక ప్రకటనలో తెలియజేశారు

## ఒకే దేశం ఒకే ఎన్నికతో దేశాభివృద్ధి



**చట్టం, భైంసా :** ఒకే దేశం ఒకే ఎన్నిక ఎన్నికతో ప్రజలపై ఆర్థిక భారం పడకుండా దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రోగ్రాం అధికార ప్రతినిధి పైడిపల్లి గంగధర్, ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రోగ్రాం జిల్లా కోకన్వీనర్ చిన్నారెడ్డి అన్నారు. సోమవారం బైంసా పట్టణంలోని ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో బిజెపి మండల నాయకులతో కలిసి వర్క్ షాప్ ను నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. దేశవ్యాప్తంగా పలు దఫాలుగా ఎన్నికలు రావడంతో ఎలక్షన్ కోడ్ పేరుతో ప్రజాసేవకు ఆటంకం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి గ్రామంలో నలుగురు గుమి గూడిన చోట రచ్చబండలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సుస్థిర పాలన అందించాలంటే ఒకే దేశం ఒకే ఎన్నికతోనే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం మండల కన్వీనర్ గా ఎన్నికైన సాయినాథ్, పట్టణ కన్వీనర్ గా ఎన్నికైన దిలీప్ ను శాలవాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్, బైంసా పట్టణ బిజెపి అధ్యక్షులు మల్లేష్, మండల అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, మాజీ కౌన్సిలర్ గౌతం పింగ్లే, నాయకులు భూమేష్, బండారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆడే గజేందర్



**చట్ట, బోథ్ :** సోమవారం రోజు సోనాల మండలంలో ఈజీఎస్ నిధుల ద్వారా సోనాలలో అదేవిధంగా గుర్రాల తండా, ఘన్పూర్ గ్రామాల యందు సిసి రోడ్ పనులను బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని అట్టి గ్రామాల అభివృద్ధి ద్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది అని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు నియోజకవర్గానికి తీసుకువచ్చి నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, సీనియర్ నాయకులు గాజుల పోతన్న, మాజీ ఉపసర్పంచ్ గంగారెడ్డి, అనిల్, అమృత రావు పాటిల్, హరి సింగ్, శ్రీధర్ ముండే, అంకుష్, రాజేష్, కుర్మే మహేందర్, పాల శంకర్, లింగన్న, అంకుష్, లాల్ రామ్, తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి హన్మంతరావుకు ఘన స్వాగతం

**చట్టం, మెదక్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కు తూప్రాన్ లోని నర్సాపూర్ చౌరస్తాలో తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మైనంపల్లి హన్మంతరావు తూప్రాన్ మండలం యావాపూర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, తూప్రాన్ కాంగ్రెస్ నాయకులు నాగులపల్లి వెంకట్ రెడ్డి, పడాల్ పల్లి గౌతం గౌడ్, జీడిపల్లి గణేష్‌గౌడ్, కౌన్సిలర్ కుమ్మరి రఘుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ అఫ్సర్ భాయ్, కుమ్మరి రమేష్, గరిగే నర్సింగ్ రావు, బల్ రాంరెడ్డి, పోతరాజు దన్ రాజుతో పాటు సుమారు వంద కార్ల కాన్వాయ్ తో రాగా రహదారి పై ఒక పెద్ద ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.



@ChattamTV
మంగళవారం
25.03.2025
CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# కీర్తిశేషులు నాల్చర్ శ్రీహరికి నివాళులు...



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు కీll శే నాల్చర్ శ్రీహరి గారి 8 వ వర్ధంతి జరిగింది . కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే హనుమంత్ సిందే తన గురువుగారికి స్వర్గీయులు శ్రీహరి సమాధి వద్ద పూల తో నివాళ్లు హార్పించారు. ఈ కార్యక్రమం లో కీll శేll శ్రీహరి కుమారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాల్చర్ రాజు, సొసైటీ చైర్మన్ నాల్చర్ బాలు, గోల్డ్ షాప్ శ్రీనివాస్ ,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నాల్చర్ శ్రీనివాస్, నాల్చర్ అనిల్, మాజీ ఎంపీటీసీ డాక్టర్ రాజు, సొసైటీ వైస్ చైర్మన్ యాదవ్ రావు బసవరాజ్ పటేల్, మాజీ సర్పంచ్ అరుణ్ హనుమాన్లు మరియు టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి షటిల్ క్రీడల్లో..




**చట్టం/పరకాల :** గోవాలో ఐదు రోజులపాటు జరిగిన నలభై ఏడవ భారత మాస్టర్స్ (వెటరన్) నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీల్లో హనుమకొండ జేఎన్ఐఎస్ క్రీడాకారుడు, వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి అత్యుత్తమ ప్రతిభ వెటరన్ విభాగం 55 ప్లస్ లో ఆయన గుజరాత్ , రాజస్థాన్ , జట్టు క్రీడాకారులను సునాయాసంగా ఓడించారు. జాతీయస్థాయి మెయిన్ డ్రాలో ప్రవేశించి ఝార్ఖండ్ జట్టు క్రీడాకారులపై 2113, 2111 స్కోరుతో విజయం సాధించారు. ఆరుపదుల వయసులో అద్భుత ఆటతో అందరిని ఆకట్టుకున్న గడ్డం కేశవమూర్తికి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బాయ్) జాతీయ ప్రధాన కార్యదర్శి సందీప్ , చీఫ్ కోచ్ త్రిలోక్ శుక్ల ప్రశంసా పత్రం అందజేశారు.గోవాలో జరిగిన ఈ పోటీల్లో వరంగల్ జిల్లా నుంచి 18 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. టీ బి ఏ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో 55 ప్లస్ షటిల్ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ క్రీడాకారులు గడ్డం కేశవమూర్తి, కొత్తగట్టు సుధాకర్, కొలుగూరి ప్రభాకర్ రావు, పీచు రాజిరెడ్డి, కోట రమణారెడ్డి, పూజారి విజయకుమార్, పొరిక విజయ్ కుమార్, కోమాకుల మధుకర్, పడాల రాజు ప్రసాద్, ఎండ్ల బిక్షపతి,సుద్దాల సంపత్, వీసం మహేందర్రెడ్డి తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు. జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గడ్డం కేశవమూర్తి, కొత్తగట్టు సుధాకర్ లను బొద్ది రెడ్డి ప్రభాకర్ రెడ్డి తోపాటు,షటిల్ కోచులు కూరపాటి రమేష్, మాడిశెట్టి శ్రీధర్ , సహచర క్రీడాకారులు వైవి రాజేందర్ , చల్ల రాజు , విక్రం రెడ్డి, , గుడి దేవేందర్ రెడ్డి, కట్ల శ్రీనివాస్ క్రీడాకారులందర్నీ అభినందించారు. గోవాలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి మెరిటేరియస్ సర్టిఫికెట్లు సాధించడం పట్ల టీ బి ఏ అభినందనలు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్ ,టి యు డబ్ల్యూ జే వరంగల్ జిల్లా, అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ తోపాటు,పలువురు జర్నలిస్టులు కేశవమూర్తిని అభినందించారు.

# గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు చేపట్టండి




**చట్టం / పరకాల :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని గ్రామాలలో రానున్న వేసవి కాలంలో ఏలాంటి నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్ అన్నారు పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు ఆర్ డబ్ల్యు యస్, విద్యుత్ శాఖ అధికారులతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో ఎండలు విపరీతంగా పెరిగి నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఏలాంటి నీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ బోర్లు చెడిపోయినా విద్యుత్ సరఫరా సమస్యలు ఉన్నా ముందస్తుగా సమాచారం ఇచ్చినట్లైతే పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి సమస్య పరిష్కారం చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు యస్ డిప్యూటీ ఈఈ మధుకుమార్, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ జయశంకర్, విద్యుత్ శాఖ ఏఈ, అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకేసారి ఎన్నికల విధానం అమలు



**చట్టం గంగారాం:**ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భూక్య. జవహర్ లాల్ అన్నారు.ఈ మేరకు గంగారం మండల కేంద్రం లో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం పై బీజేపీ మండల అధ్యక్షులు సువర్ణపాక. నరేందర్ ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజాస్వామ్య పరిరక్షణ కై దేశం లో ఒకే సారి ఎన్నికలు నిర్వహించేలా ప్రధాని నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టారని అన్నారు.ఒకే సారి ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాధానం వృధా కాకుండా దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఒకే సారి ఎన్నికలు జరగడం వల్ల ప్రభుత్వ పథకాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా పథకాలు కొనసాగుతాయని అన్నారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకురాలు గుగులోత్. స్వరూప, జిల్లా కన్వీనర్ జినుకల్ కృష్ణకర్, గంగారాం మండలం బిజెపి అధ్యక్షుడు సువర్నా పాక .నరేందర్, జిల్ల కౌన్సిల్ మెంబర్. శివరాం నాయక్ మాజి మండల అధ్యక్షుడు జనగాం.వెంకన్న, పూజారి రవి. ఈక నరేష్, కొండూరు. సంతోష్, దిలీప్, బొల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ టీబి వ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహన



**చట్టం నవీపేట్ :** ప్రపంచ టిబి వ్యాధి దినోత్సవం సందర్భంగా హెల్త్ వర్కర్ రవి ఆధ్వర్యంలో నవీపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పలువురికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ వర్కర్ రవి మాట్లాడుతూ టీబీ వ్యాధి కలిగిన రోగి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు తుంపర్ ల ద్వారా వ్యాధి క్రీములు గాలిలో కలుస్తాయి ఈ గాలిని ఇతరులు పీల్చినప్పుడు పోషకాహారం లోపం ఉన్న మరియు అనారోగ్యంగా ఉన్నవారికి ఈ టీబీ వ్యాధి సోకుతుందని అన్నారు. టీబీ వ్యాధి యొక్క లక్షణాలు జ్వరము, తెమ్మడాతో కూడిన దగ్గు, ఆకలి తగ్గిపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాల ఉన్నట్లయితే వెంటనే దగ్గర్లోని ఆరోగ్య కేంద్రాన్ని సంపాదించాలని అన్నారు. టీబీ వ్యాధి సోకిన వారు వైద్యుల సూచనల మేరకు పూర్తి చికిత్స తీసుకోవాలని చికిత్స కాలం 6 నుండి 8 నెల వరకు ఉంటుంది కాబట్టి పూర్తి చికిత్స తీసుకుంటే వ్యాధి అనేది నివారించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కిషన్, ఏఎన్ఎంలు ప్రియాంక, దీపిక, అర్చన, ఆశ వర్కర్లు సునీత, సవిత, స్వరూప, ఇంద్ర, రాధా, సంధ్య, మెడికల్ ఆఫీసర్ భవ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కై జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**చట్టం ,నిర్మల్ ప్రతినిధి :** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా అధికారులందరూ సమయానికి ప్రజావాణి కి హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి రిజిస్టర్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. ఏప్రిల్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రజలందరికీ సన్నబియ్యం పంపిణీ చేయడానికి ఏర్పాట్లను పూర్తి చేయాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పదవ తరగతి పరీక్షల కేంద్రాలను ప్రత్యేక అధికారులు తనిఖీలు చేయాలని, ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శిస్తూ, నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. అధిక ఉష్ణోగ్రతల కారణంగా, జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పలు ప్రాంతాల నుంచి ప్రజల అర్జీలను ఫోన్ ద్వారా స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటిని నమోదు చేసుకొని, సంబంధిత అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కొరకు ఆదేశాలు జారీ చేశారు. కాగా సోమవారం టెలిఫోన్ ప్రజావాణి ద్వారా 8 మంది దరఖాస్తుదారులు వివిధ ప్రాంతాలనుండి తమ అర్జీలను సమర్పించారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి. ప్రజావాణిలో సమస్య నమోదుకు సంబంధించి రసీదును సంబంధిత వ్యక్తులకు వాట్సప్ ద్వారా అందించారు. దూరప్రాంత ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు పలువురు టెలిఫోన్ ప్రజావాణి అర్జి దారులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీగా బిచ్కుంద...






- **సంబరాలలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు...**
- **ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే....**

**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలాన్ని మున్సిపాలిటీగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. బిచ్కుంద మండలాన్ని మున్సిపాలిటీగా చేయాలని ఎన్నో సంవత్సరాలుగా మండల ప్రజల కళా నెరవేరిన వేళ అని బిచ్కుంద కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు. ముందుగా అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలవేసి టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు . సీనియర్ నాయకుడు మల్లికార్జున అప్ప షట్కర్ మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఎన్ని ఏళ్ళు చూస్తున్న మండలాన్ని మున్సిపాలిటీగా చేయాలని ప్రజలు కోరుతున్నప్పటికీ నిర్లక్ష్యం కారణంగా మున్సిపాలిటీ కాలేకపోయిందని కానీ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బిచ్కుంద మండలాన్ని మున్సిపాలిటీగా చేస్తానని వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారని అలాగే మున్సిపాలిటీగా కావడంతో బిచ్కుంద అభివృద్ధి బాటలో ప్రయాణం చేస్తుందని అలాగే స్టేట్ డెవలప్ పండు వస్తాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు యోగేష్, బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, బిచ్కుంద పట్టణ అధ్యక్షుడు సాయిల్ సెట్ కర్, నౌషా నాయక్, పాషా సెట్, కలీం, సోపాన్ సార్, తుకారం, బందు పటేల్, మాజీ ఉప సర్పంచ్ నాగరాజు, బొగడ మీద సాయిలు, సంజు , హాజీ బాల్రాజ్, సీమ గంగారాం, జలీల్ భాయ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయం అభివృద్ధికి కృషి



**చట్టం న్యూస్ బాన్సువాడ :** బాన్సువాడ గ్రంథాలయంలో కనీస సౌకర్యాలు కల్పిస్తూ గ్రంథాలయం అభివృద్ధికి కృషి చేస్తానని బాన్సువాడ నియోజకవర్గం నాయకులు శ్రీనివాస్ కార్గే తెలిపారు. సోమవారం బాన్సువాడ పట్టణంలో ఉన్న మినీ స్టేడియంలో తాత్కాలిక భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయల పాఠకులకు, కూల్ వాటర్ ట్యాంక్, చదువుకోవడానికి అనుకూలంగా ఉండే 20 కుర్చీలు మరియు 20 ప్యాడ్స్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి నేత శ్రీనివాస్ కార్గే మాట్లాడుతూ బాన్సువాడ పట్టణంలో ఉన్న గ్రంథాలయం లో చదువుతున్న పాఠకులకు, విద్యార్థులకు ఎటువంటి సహాయ సహకారాలు అవసరమున్న ముందుండి ఆదుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వంలోనే నూతన గ్రంథాలయ భవనం నిర్మాణం కొరకు మరియు మౌలిక వసతుల కొరకు 60 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు అయిన భవన నిర్మాణం పనులు కాకపోవడం విడ్డు రంగా ఉందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగానే భవన నిర్మాణం పన్నుల్లో జాబితాయం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆ నిధులను సద్వినియోగపరచుకోలేదు కావున ఇప్పటికైనా అధికారులు ఆ నిధుల విడుదల గురించి ప్రయత్నం చేసి విద్యార్థులకు నూతన గ్రంథాలయాన్ని నిర్మించి ఇవ్వాలని కోరారు లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తుప్తి శివప్రసాద్, సీనియర్ నాయకులు ర్యాల మోహన్ రెడ్డి, అర్సపల్లి సాయిరెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ దావుగారి డాకయ్య, మాజీ మండల అధ్యక్షులు ముత్యాల సాయిబాబారాజాసింగ్, ప్రధాన కార్యదర్శి బోడ లక్ష్మణ్, మాజీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు నాంపల్లి శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర



**చట్టం/ పరకాల :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టి యు ఎఫ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పెద్దకోడెపాక మాజీ సర్పంచ్ ఇమ్మడిశెట్టి రవీందర్ పర్యవేక్షణలో తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర పరకాల నియోజకవర్గంలో రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొనగా స్వాగతం పలికి అంబేద్కర్ సెంటర్ నుండి అమృతం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఉద్యమకారుడికి 250 చదరపు గజాల భూమి మరియు 25 వేల రూపాయల పెన్షన్ ఇచ్చేలా రేవంత్ రెడ్డి ప్రస్తుత అసెంబ్లీ సమావేశంలో ఖచ్చితమైన ప్రకటన చేయాలని కోరారు. తెలంగాణ సాధనలో ప్రాణాలకు తెగించి ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులను జారీ చేయాలి. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ ఉద్యమకారులు ఇమ్మడిశెట్టి రవీందర్ వరంగల్ జిల్లా కో కన్వీనర్ దామెర మొగిలి ఆలేటి రవీందర్ అసుల సంజీవయ్య బొచ్చు కుమారు గజ్జి శంకర్ గిద్దె నూరి సురేష్ పల్లెబోయిన సారయ్య నరసింహా రాములు ఆరే సాంబ రెడ్డి గిద్దె నూరి రామన్న చల్ల శ్రీనివాసరెడ్డి రంగు మహేందర్ ఎండి రఫీ అడప ప్రభాకర్ పలువురు పాల్గొన్నారు.

# శ్రీనివాసును పరామర్శించిన



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా సోమవారం రోజున మొగుళ్లపల్లి మండలం పిడిసిల్ల గ్రామానికి చెందిన ప్రథమ చికిత్స వైద్యుడు, దాస్యపు శ్రీనివాస్ ఇటీవల ఆక్సిడెంట్ అయి చెయ్యి విరిగిపోవడం వలన హనుమకొండ జిల్లా ఆదిత్య హాస్పటల్ నుండి డిశ్చార్జ్ అయిన శ్రీనివాసును పరామర్శించి తొందరగా కోలుకోవాలని, ఆయన ఆరోగ్య రీత్యా తెలుసుకున్న యునైటెడ్ ఫర్ ఆర్టిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు.

# ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన సురభి నవీన్ కుమార్



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని 29 వ వార్డు ప్రజల కోరిక మేరకు భారతీయ జనతా పార్టీ 29వ వార్డు ఇంచార్జ్ తోట రాజేశం ఆధ్వర్యంలో పట్టణంలోని టీచర్స్ క్లబ్ రోడ్ లో స్వంత నిధులతో సురభి ఫౌండేషన్ ద్వారా ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ప్రారంభించారు. ఆయన తోపాటు 29 వ వార్డు ప్రజలు, భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు సుధావేణి మహేష్, ఇందూరి తిరుమల వాసు, పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ పెండెం గణేష్,మాడవేణి నరేష్,ఇట్యాల నవీన్ కుమార్, చెట్లపల్లి సాగర్, పోతుగంటి శ్రీనివాస్ గౌడ్, 29 వ వార్డు ఇంచార్జ్ తోట రాజేశం, వార్డులోని ప్రజలు బీజేపీ, బీజేవైఎం వివిధ హోదాల పాదాధికారులు, వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితునిగా ఆరు నెలల జైలు శిక్ష



**చట్టం ముస్తా బాద్ :** దొంగతనం కేసులో నిందుతుని ఆరు నెలలు జైలు శిక్షతో పాటు 100/ రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు ముస్తాబద్ ఎస్.ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు తేదీ 11112024 రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మద్దికుంట శివారులోని మెట్టు శ్రీ రాజా రాజేశ్వర (శివాలయం) ఆలయంలో గల హుండీ దొంగతనం జరిగాయి. ఈ మేరకు గుడి సూపర్ వైజర్ పెంజర్ల బాలరాజు ముస్తాబాద్ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ఎస్సై గణేష్ దర్యాప్తు అనంతరం దొంగతనం చేసిన దుబ్బాక మండలం శిలాజీ నగర్ కి చెందిన పిట్టల కలియ అంజయ్య ని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. అనంతరం ఎస్సై గణేష్ కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలిమల సందీప్ వాదించగా కోర్టు సి.ఎం.ఎస్. ఎస్.ఐ. శ్రావణ్ యాదవ్, కోర్టు కానిస్టేబుల్ ఆదేపు దేవేందర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నిందితుడికి ఆరునెలలు జైలు శిక్షతో పాటు 100/రూపాయల జరిమానా విధించినట్లు ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# చట్టం ఎవరికి కాదు చుట్టం..!

- **న్యాయవాది పై దాడి హేమం..**
- **విధులు బహిష్కరించిన న్యాయవాదులు**
- **దాడి చేసిన వ్యక్తిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి ఫిర్యాదు**



**చట్టం న్యూస్ జహీరాబాద్ :** జహీరాబాద్ లో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాది సయ్యద్ ఎజాజ్ పై దాడిని ఖండిస్తూ అసోసియేషన్ సభ్యులు సోమవారం విధులను బహిష్కరించారు. ఆయనపై దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర బార్ కౌన్సిల్ పిలుపు మేరకు ఇబ్రహీం పట్నం న్యాయవాది హత్యను తీవ్రంగా ఖండించారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కూడా కోరుతూ, అంతేకాకుండా హత్యకు కారకులైన దుండగులను న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ కార్యకరమంలో జహీరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, బి.గోపాల్, కార్యదర్శి గోపాల్ కృష్ణ, న్యాయవాదులు పాండురంగ రెడ్డి, అశోక్ పాటిల్, జుబెర్, శ్రీనివాస్ రెడ్డి, నత్తానేల్, సంగప్ప పాటిల్, విశ్వనాథ్, శశి, సోమశేఖర్, నరేష్,మరియు ఇతర న్యాయవాద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తాసిల్దారును శాలువాతో సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు....



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా వచ్చిన తాసిల్దార్ వేణుగోపాల్ మరియు డిటి భరత్ గారిని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్, భాస్కర్ రెడ్డి తో కలిసి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్ తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజయ్ పటేల్, సాయిని అశోక్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీమ గంగారాం, కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతులను అరిగోస పేడుతున్నా సిఎం రేవంత్ రెడ్డి

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్




**చట్టం రామగుండం :** పంట పోలాలను నీల్ల అందించాక రైతులను అరిగొస సిఎం రెవంత్ రెడ్డి అరిగోస పెడుతున్నారని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని టి.బి.జి.కె.ఎస్ కార్యాలయం లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో నీరు లేక పంటలు ఎండిపోయి ప్రజలు తల్లడిల్లుతున్నారని, ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా ప్రశ్నించారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎక్కడ చూసినా రైతులు అరిగోసపడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పంట పొలాలకు సరిగ్గా నీరు లేక రైతులు తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. దీంతో పాటు తాగడానికి మంచినీరు కూడా సరిగ్గా లేకపోవడం వల్ల ప్రజలు ఎన్నో తిప్పలను పడాల్సి వస్తుందన్నారు. ఎన్నికల సమయంలో సాధ్యం కానీ హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించేందుకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కార్యకర్తలతో కలిసి దాదాపు 180 కిలోమీటర్లు గోదావరి గోస పేరుతో పాదయాత్ర నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సమస్యలను వివరించారని పేర్కొన్నారు. దీనిపై కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఒకసారి గోదావరి వద్దకు వెళ్లి చూస్తే వారికే అర్థమవుతుందని, అందరికీ కనిపించి వారికి మాత్రమే కనిపించడం లేదంటే వాళ్లే అర్థం చేసుకోవాలని హితవు పలికారు. మండుటలో పాదయాత్ర నిర్వహిస్తే ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం అని అన్నారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ పదవి దక్కించుకున్నదని కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి సాగు నీటిని ఆపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం తాగు, సాగు తాగునీటితో సస్యశ్యామలం అయ్యే వరకు ఊరుకునేది లేదన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం జలసిరిలను సంతరించుకుందన్నారు. ఈ విలేఖరుల సమావేశం లో నాయకులు కౌశిక హరి రాకం వేణు బోడ్డు రవీందర్ గాధం విజయ కల్వచర్ల కృష్ణ వేణి కవిత సరోజిని ఆడప శ్రీనివాస్ బోబ్బలి సతీశ్ కుమార్, సట్టు శ్రీనివాస్, బుర్ర వెంకన్న కొడి రామకృష్ణ, రామరాజు, అవునూరి వెంకటేష్, గుర్రం పద్మ వెంకటస్వామి, ఓదేలు రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## BRS నాయకులు ఇప్పటికైనా చర్చకు సిద్ధమా.....




**చట్టం రామగుండం :** గోదావరి నది లో నీరు నిలువ లేకపోవడం గురించి మేడిగడ్డ బ్యారేజ్ పై NDSA నివేదిక & కాళేశ్వరం ప్రాజెక్ట్ పై CAG నివేదిక ఆధారంగా శాస్త్రీయ పరమైన చర్చకు రాకుండా చిల్లర రాజకీయాలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసిన BRS నాయుకుల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఖని 1 టౌన్ CI కి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మెంటం ఉదయ్ రాజ్, కౌటం సతీష్, బండి రాము, నజీముద్దీన్ ఉన్నారు.చిత్త శుద్ధి ఉంటే శాస్త్రీయ పరమైన చర్చకు రావాలని BRS నాయకులకు సవాల్ విసిరారు.

## కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలా నాటకాలు చెల్లవు..

**మైనారిటీలకు అండగా బీఆర్ఎస్..ఎమ్మెల్సీ కవిత**



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** బీఆర్ఎస్ పార్టీ మైనారిటీలకు అండగా ఉంటుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.బాన్సువాడ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఎన్నికల హామీలు అమలులో చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.బాన్సువాడ నియోజకవర్గంలో పార్టీకి బలమైన కేడర్ ఉందని కవిత అన్నారు. నాయకులు వస్తుంటారు.. పోతుంటారని, నియోజకవర్గానికి వచ్చిన నష్టం ఏమీ లేదన్నారు. కేసీఆర్ ఉద్యమ సమయంలో ఎంతో మంది నాయకులను తయారు చేశారని చెప్పారు. పార్టీ కార్యకర్తలందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సలహాదారుగా ఉన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు ఎందుకు అందుతలేవో చెప్పాలని ప్రశ్నించారు. అంతకుముందు పెద్ద హనుమాన్ మందిరంలో ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ జుబేర్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎదురుగట్ల సంపత్ గౌడ్, టీఎస్పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్ర ఆనంద్, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా, సాయిబాబా, గౌస్, అఫ్రోజ్, శివసూరి తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సహకారంతో హెల్త్ క్యాంపు




**చట్టం రామగుండం :** అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి గ్రామం లో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సహకారంతో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల సంక్షేమం కోసం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సహకారంతో ఎన్టిపిసి యాజమాన్యం మరియు అంతర్గం మండల పోలీసు శాఖ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట్ సార్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు సంయుక్తంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేక వైద్య బృందం గ్రామ ప్రజలకు పలు వైద్య పరీక్షలు చేసి ఉచిత మెడిసిన్ అందజేయడం జరిగినది. వైద్య పరీక్షలో పాల్గొన్న గ్రామ ప్రజలంతా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సహకారం పట్ల ఎన్టిపిసి యాజమాన్య సంస్థ పోలీసు శాఖ ఎస్సై వెంకట్ సార్ ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపు ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉన్నదని మా ప్రజలందరి పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని హర్షం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ గాదె సుధాకర్, గ్రామ అధ్యక్షులు మద్రి రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంతెన మహేందర్ మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్ గౌడ్, మారాపెల్లి నరసింహారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పవన్, సామల శ్రీనివాస్, గెల్లు కుమార్, కొల్లూరి సత్యనారాయణ, అడ్లూరి బాణయ్య, సున్నం కనుకయ్య,ఐలవేణి భీమయ్య,మెరుగు రవి,సామల రాయమల్లు, పూదరి స్వామి, రాయిల్ల శ్రీనివాస్, జిట్టావేణి కుమార్, ఐలవేణి సంతు,రాయిల్ల లక్ష్మణ్, ఉప్పులేటి సాయి, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కేసీఆర్ ని బాదునాం చేసేందుకే కాళేశ్వరం పై కుట్రలు

**చట్టం రామగుండం :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని బాదునాం చేయాలని బీఆర్ఎస్ పార్టీపై కుట్రతో కాళేశ్వరం ప్రాజెక్టులోని నీళ్లను కిందకి వదిలి గోదావరిని ఎండబెట్టి తెలంగాణ రైతంగాన్ని కన్నీళ్లు పెట్టిస్తున్నా రెవంత్ సర్కార్ లు పతనం తప్పదని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. రైతుల పట్ల ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దీష్టి బోమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తలపునా పారుతుంది గోదారి నీ చెను నీ చేలుక ఎడారి అన్నట్లుగానే రెవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవరిస్తుందన్నారు. మాజీ సిఎం కేసీఆర్ పాలనలో రైతాంగం సంతోషంగా బతికారన్నారు. రైతులకు సాగునీరు సకాలం లో ఎరువుల పంపిణి రైతి బంధు అందించి రైతులను రాజులు మార్చారన్నారు. గోదావరినదిని రివర్స్ పంపింగ్ చేసి నింపాలని డిమాండ్ చేశారు.



## ధర్మ బద్ధమయిన జీవితం ని గడుపుదాం"



సనాతన ధర్మమంటూ ఒకటున్నది. దాన్ని ఎంతగా రక్షించుకోగలిగితే, అంతగా అది మన క్షేమం చూస్తుంది. 'ధర్మం' అనేది మన జాతికి ప్రాణం. అది లేని జాతి నిర్జీవం. అది లేని ఖ్యాతీ వ్యర్థం. కీర్తికేం. .ఎలాగైనా సంపాదించవచ్చు. డబ్బుతో, పదవితో, పెడదారితో... ఇలా ఎన్నో మార్గాలున్నాయి. మన కృషితో, చిత్తశుద్ధితో, ప్రతిఫలాపేక్ష లేకుండా వచ్చే కీర్తే నిజమైనది, శాశ్వతమైనది. అందుకుగాను ధర్మబద్ధమైన జీవితం గడపాలి. బతకడం కష్టమేమీ కాదు. 'ఎలా బతుకుతున్నాం, ఎందుకు బతుకుతున్నాం' అన్న ప్రశ్నలకే ప్రాధాన్యం ఇవ్వాలి. సాటి మనిషికి నమస్కరించడం మనకు సంప్రదాయం నేర్పింది. అతడిలో మంచి ఉంటే ఆ మంచిని ఆహ్వానిస్తూ నమస్కరిస్తాం. చెడు ఉంటే నా జోలికి రావద్దు అని నమస్కారం చేస్తాం. చెడునే దూరం చేసుకోవాలి కాని, ఆ చెడు ఉన్న మనిషిని ద్వేషించవలసిన పనిలేదు.సత్యం బతకడం నేర్పుతుంది.ప్రేమ బతికించడం నేర్పుతుంది. వీటిని తన ఉచ్ఛ్వాసనిశ్వాసలుగా చేసుకున్నప్పుడు మానవ జీవనయాత్ర ఆదర్శవంతంగా సాగి చరిత్ర సృష్టించగలుగుతుంది.సత్యనిష్ఠ కలిగినవాడు ఏ వృత్తిలో ఉన్నా శాశ్వత కీర్తిని సొంతం చేసుకోగలుగుతాడు. సత్యాన్ని మించిన సంపద లేదు. మనిషిని సంస్కారిగా తీర్చిదిద్దేది సత్యమే! బాపూజీ సత్యాన్నే తన మొదటి ఆయుధంగా చేసుకుని ఆంగ్లేయులమీద ఆగ్రహాన్ని వ్యక్తం చేసి విజేత అయినాడు. నిజాయతీకి, చిత్తశుద్ధికి మూలం సత్యమే. సత్యంతో సంపాదించే సంపదే సుఖమిస్తుంది.ప్రేమను పంచేవాడికే ప్రేమను పొందే అర్హత కలుగుతుంది. అందుకే ఇచ్చిపుచ్చుకోవాలంటారు. ప్రేమే పరమాత్మ అని ఉపనిషత్తులు చెబుతున్నాయి. మంచి ప్రేమి కులను, మంచి స్నేహితులను పొందగలగడమంత అదృష్టం మరొకటి లేదు. ప్రేమను, స్నేహాన్ని పూర్తిగా అవగాహన చేసుకునేవారినే ఆ అదృష్టం వరిస్తుంది. కేవలం తనవారినే తన బంధువుల్నే ప్రేమించడం ప్రేమ కాదు. 'ప్రపంచమంతా ఒకటే' అన్న సత్యాన్ని అవగాహన చేసుకోగలిగేవాడే అసలైన ప్రేమికుడు. ప్రపంచానికే పుత్రుడిగా మానవుణ్ని అభివర్ణించింది వేదం. ఎన్ని శాస్త్రాలు చదివినా 'ప్రేమ' గురించి తెలుసుకోలేనివాడు పండితుడే కాదు అన్నాడు కబీర్‌దాసు. విశ్వహితాన్నే ప్రతి మనిషీ కోరుకోవాలి అని తపోధనులు ఏనాడో చెప్పారు. అహింస, ఆస్తేయం (దొంగిలించకపోవడం), సత్యం, బ్రహ్మచర్యం, అపరిగ్రహం(ఇతరులది ఆశించకపోవడం) అనే అయిదు వ్రతాలను మనిషి తన నిత్యకృత్యాల్లో భాగంగానే భావించాలని పతంజలి యోగశాస్త్రం స్పష్టంచేసింది. ఒంటరిగా తినరాదని, అతిథితో పంచుకొని తినడం నిత్యకృత్యంగా చేసుకోవాలని రుగ్వేదం చెబుతుంది. ఎవరికి ఎంత అవసరమో అంతే స్వీకరించాలని, ఎంతవరకు అనుభవయోగ్యమో అంతే అనుభవించాలని ఈశావాస్య ఉపనిషత్ చెబుతోంది. 'అన్నివైపుల నుంచీ విజ్ఞానం సంపాదించు, ఆకళింపు చేసుకో. దాన్ని అందరికీ పంచిపెట్టు. అందరికీ ఆశ్రయం కల్పించు' అంటాడు మహాకవి కాళిదాసు. త్రికరణ శుద్ధి అనేది జీవితంతో సర్వదా ముడివడిపోవాలి. రుచికరమైన పదార్థం తినడానికి ఇష్టపడినట్లే, రుచికరమైన మాట చెప్పేందుకూ సిద్ధపడాలి. కోరికైనా, కోపమైనా, లోభమైనా ఏదీ హద్దులు దాటకూడదు. కొన్ని సందర్భాలకే అవి ఉపయోగపడతాయి. మనిషి నిరంతర విద్యార్థి, నిరంతర జ్ఞానార్థి. నిరంతర సాధనార్థి. ఇది గ్రహించకుండా చేసే నిత్యకృత్యాలన్నీ వ్యర్థం. నీ దారిలో ముళ్లు పరచినవారి దారిలో మల్లెలు పరవడం నేర్చుకోవాలి. జీవించడం హక్కు అయితే, జీవించనివ్వడం పరమ విధి! అప్పుడే జీవితానికి అర్థం, పరమార్థం.

**కామిడి సతీష్ రెడ్డి,జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా .9848445134.**

## రేషన్ కార్డులు ఇవ్వలేని ప్రభుత్వాలు

- రేషన్ కార్డు తప్పనిసరి అంటూ పథకాల పేరుతో మరో మోసం
- నిరుద్యోగులతో చేలగటం ఆడకండి
- స్కీములు, రుణాలు అంటూ ప్రజలను వెర్రివాళ్లను చేయకండి
- మద్దెల దినేష్

**చట్టం రామగుండం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన వారందరికీ వర్తింపజేయాలని, షరతులు లేకుండా అర్హులకు రుణాలు ఇవ్వాలని ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ నాయకులు మద్దెల దినేష్, గడప శ్రీకాంత్,రేణుకుంట్ల నరేందర్,కొమ్ము చందు యాదవలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకానికి సంబంధించి ప్రభుత్వం నిబంధనలు సడలించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం అనేక నిబంధనలతో కూడుకొని ఉండటం వల్ల చాలామంది నిరుద్యోగులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలను సడలించాలన్నారు. రేషన్ కార్డులు, రాబడి ధృవీకరణ పత్రాలు, బ్యాంకు సూరిటీలు, ఇంటర్వ్యూల విషయంలో సడలింపులు ఇవ్వాలన్నారు. రేషన్ కార్డులు ఇవ్వలేని ప్రభుత్వాలు తమ పథకాలను ఉపయోగించుకోండి రుణాలు తీసుకోండి వ్యాపారాలు పెట్టుకోండి అని కల్లబొల్లి కబుర్లు చెప్పి నిరుద్యోగ యువతను,ప్రజలను వెర్రివాళ్లనుచేయడం సరైంది కాదని విమర్శించారు. ఇన్కమ్ సర్టిఫికెట్ ఖచ్చితంగా ఉండాలని నిబంధనల వాళ్ళ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ సంబంధిత కార్యాలయాల చుట్టూ పడిగాపులు పడుతున్నారని, కావున రేషన్ కార్డులు వార్షిక ఆదాయం ధ్రువీకరణ పత్రాలు ఉండాలని కోరడం జరుగుతుందని అవి లేక సమయానికి అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కావున పథకం పై అనేక ఆంక్షలు సవరించాలని, ఈ పథకం నిర్ణీత రోజులు కాకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## ఒకటే దేశం ఒకటే ఎన్నిక

**చట్టం, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా మాసాయిపేట మండల బిజెపి పార్టీ ఆఫీసు వద్ద సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగింది. దీంట్లో భాగంగా ఒకే దేశం ఒకే ఎన్నిక జరిగిన రోజు రాష్ట్రం మరియు దేశం మొత్తం కలిపి ఒక ఆరు నెలలలో ఎలక్షన్లు అయిపోతాయి మిగతా నాలుగున్నర సంవత్సరాలు రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర నాయకులు దేశ అభివృద్ధి కోసం దేశ నాయకులు అందరూ కలిసికట్టుగా దేశ అభివృద్ధి కోసం పాటుపడతారు. కాబట్టి దేశం ఆర్థికంగా బలపడుతుందని బిజెపి కార్యకర్తలుగా కోరుకుంటున్నాము మండల ఇంచార్జి అంగడిపేట రాష్ట్ర నాయకుడు ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్. మండల పార్టీ అధ్యక్షుడు వేణు. మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మోలుగు నాగేందర్ రెడ్డి, మండల ఉప అధ్యక్షులు నవీన్ యాదవ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు.ఆకారం బాబు.,OBC మోర్చా రమేష్.. మండల బూత్ అధ్యక్షులు. గౌరగాళ్ల రాములు., సాయి, కుకుదువ రవి, సత్యనారాయణ, రాజు, కార్యకర్తలు మాజి మండల ఉపాధ్యక్షులు చేపూరి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరి రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది...




**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** మతవాద శక్తుల నుంచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరముందని ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటస్వామి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్, రాజ్యాంగాన్ని అవమానపరిచేలా వ్యవహరిస్తున్న బీజేపీ ఆర్ఎస్ఎస్‌ల గురించి ప్రజలకు తెలియజేసేందుకు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో చైతన్య కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామం, వాడవాడలో తిరిగి ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు, రాష్ట్ర గిరిజన శాఖ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి నరేష్ జాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## LRS.. రుసుము కోసం దరఖాస్తులు చేసుకోవాలి..




**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలోగల తెలంగాణ ప్రభుత్వం పటిష్టంగా చేపట్టిన ఈనెల 31 వరకు LRS రుసుముపై 25% రాయితీ ఇంకా 7 రోజులు ఉన్నందున LRS దరఖాస్తుదారులందరూ ఇట్టి అవకాశాన్ని వియోగించుకోగలరు కమిషనర్ గంగాధర్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీకి వచ్చిన దరఖాస్తులు మొత్తం 1160 అందులో ఫీజు చెల్లించిన వారు ఇప్పటివరకు 82 మంది దరఖాస్తుదారులు చెల్లించారు. కావున ఈనెల 31 వరకు 25% రాయితీ ఉన్నందున దరఖాస్తుదారులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈరోజు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు ప్రొసీడింగ్ కాపీలను కమిషనర్ అందించారు. ఇట్టి కార్యక్రమంలో, మున్సిపల్ సిబ్బందిలు, ఓంకార్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న సేవలో.. ఆదర్శ దంపతుల సేవలు



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు. పుట్నాల.లలిత సాయినాథ్ పటేల్ తన పెళ్లి రోజును పురస్కరించుకుని గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వాములకు భిక్ష ప్రసాదాన్ని అందజేశారు. ప్రతి ఒక్కరూ ఆయా తమ పుట్టినరోజును, పెళ్లి రోజులను జరుపుకోవడం సహజం అందులో వృధా ఖర్చులకు పోకుండా భక్తి మార్గం వైపు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఈ నేపథ్యంలో తన పెళ్లి రోజున హనుమాన్ దీక్ష చేపట్టిన స్వాములకు భిక్ష ప్రసాదాన్ని అందించడంతోపాటు వారి ఆశీస్సులను తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని దంపతులు పుట్నాల సాయినాథ్ పటేల్ తెలిపారు.

## ఢిల్లీకి బయలుదేరిన యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా నాయకులు...




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా, నూతనంగా తెచ్చిన యూనివర్సిటీ గైడ్లెన్స్ (యూజిసి) కి వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీ గడ్డ పైన నిర్వహించబోయే కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా యుఎస్ఎఫ్ఐ నాయకులు బయలుదేరారు... ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షకార్యదర్శులు గుడికందుల రవి, చంద్లాపురం మధు లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యను ప్రైవేటీకరణ చేసే కుట్ర జరుగుతుందని దీనిని తిప్పి కొట్టే దిశగా విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఉమ్మడి జాబితాలో ఉన్నటువంటి విద్యను కేంద్రీకరణ దిశగా తీసుకువెళ్లే ప్రయత్నం జరుగుతుందని, దేశవ్యాప్తంగా నూతన విద్యా విధానంలో భాగంగా తీసుకొస్తున్న ప్రతిపాదనలు ప్రాథమిక సూత్రాలను ఉల్లంగించటమేనని, దేశవ్యాప్తంగా యూనివర్సిటీలలో వైస్ ఛాన్స్లర్ నియామకాన్ని కేంద్రీకరించే దిశగా చేసే నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని ఇది రాజ్యాంగం రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయటమే అని రాజ్యాంగ హక్కులను హరించే దిశగా యూనివర్సిటీల ను కాషాయీకరణ వైపు తీసుకెళ్లడమేనని అన్నారు. వీటన్నిటిని వ్యతిరేకిస్తే కేంద్ర ప్రభుత్వం వైఖరికి మరియు తీసుకురావాలని చూస్తున్న విధానాలకు వ్యతిరేకంగా మార్చి 27న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి కేంద్ర కమిటీ పిలుపునిచ్చిందని అన్నారు. మార్చి 27న జరగబోయే ఢిల్లీ కార్యక్రమానికి యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా నాయకులు శేఖర్, ప్రవీణ్, కర్ణాకర్, వికాస్ తదితరులతో కలిసి బయలుదేరారు.

## సమన్వయంతో మత్తును రూపుమాపుదాం..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** మాదక ద్రవ్యాలు, గంజాయి,మత్తు పదార్థాలను పూర్తిగా రూపుమాపాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కోరారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా స్థాయి నార్కో కో ఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలనకై వాల్ పోస్టర్లు ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కోరారు. గంజాయి నిర్మూలనలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. మాదక ద్రవ్యాల ప్రభావానికి ప్రజలు దూరంగా ఉండేలా పోలీస్, విద్యా, వైద్య ఆరోగ్య, ఎక్సైజ్, వ్యవసాయ, డాగ్స్ నియంత్రణ, అటవీశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పాఠశాలల్లో మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై చిన్నారులకు క్విజ్, ఉపన్యాసం, వ్యాస రచన పోటీలను నిర్వహించాలని కోరారు. మాదకద్రవ్యాల ప్రలోభాలకు గురైన వారికి కౌన్సిలింగ్, ట్రీట్మెంట్ ఇచ్చేందుకు కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రత్యేక సదుపాయం ఉందని, దానిని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.

## సకాలంలో గర్భిణీని ఆసుపత్రి కి చేర్చిన గడ్డం సుభాష్



**చట్టం, ముధోల్ :** ముధోల్ మండల కేంద్రమైన ముధోల్ కి చెందిన ప్రతిభ పాటేకర్ కి పురిటినొపులు వచ్చాయని ఆమె భర్త ప్రసాద్ రాత్రి 11 గంటలకు గడ్డం సుభాష్ ను చరవాణి ద్వారా సమాచారం అందించారు. భార్యకు పురిటి నొప్పులు వచ్చాయి మాది నిరుపేద కుటుంబం ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేపిచ్చే స్తోమత లేదు అనగానే వారి అత్తగారి ఇంటి నుంచి కుభీర్ మండలం మోల గ్రామం నుండి 108లో అర్ధరాత్రి 12 గంటలకి బైంసా ఏరియా ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రి గురించి అవగాహన కల్పించి డాక్టర్ కాశీనాథ్ తో మాట్లాడి ఆదివారం ఉదయం సుమారు 11 గంటలకు ఆపరేషన్ చేయడంతో పండంటి ఆడబిడ్డను జన్మనివ్వడం జరిగింది. పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళలను 108 వాహనంలో తరలించి ప్రసవం జరిగే విధంగా సహకరించినందుకు కుటుంబ సభ్యులు గడ్డం సుభాష్ ను అభినందించారు. బాలింత ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి విడిసి మాజీ అధ్యక్షుడు గుంజల నారాయణ, స్థానికులు లక్ష్మన్న, సాయినాథ్, జల్బా, విట్టల్ తదితరులు వెళ్లారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## కాంస్య పథకం సాధించిన స్వాతికి సన్మానం




**చట్టం, ముధోల్ :** మండలం అష్ట గ్రామానికి చెందిన ముద్దుబిడ్డ, శేఖర్‌సుగుణ దంపతుల కుమార్తె స్వాతి గత ఫిబ్రవరి నెలలో రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర క్రీడ అథారిటీ వాళ్లు నిర్వహించిన జావెలిన్ త్రో పోటీలో కాంస్య పతకం సాధించింది. ఆదివారం నిజామాబాద్ జిల్లా రెడ్డి సంఘం కమిటీ అధ్యక్షుడు గుమ్ముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి కులస్థులు స్వాతిని శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా రెడ్డి సంఘం నాయకులు, మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఎంపీటీసీ సైనీశ పోశెట్టి, రాజేష్ కుమార్, రమేష్, భూమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విజయంలో వెన్నంటి ముందుకు నడిపిన తల్లిదండ్రులను కూడా శాలువతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. ఆడపిల్లైన కూడా మొక్కవోని దీక్షతో ఆసక్తి ఉన్న క్రీడపై పట్టు సాధించి, భవిష్యత్తులో ఇంకా మరెన్నో పోటీల్లో పాల్గొనాలని పతకాలు సాధించాలని అభినందించారు. మారుమూల గ్రామం నుంచి రాష్ట్ర పోటీలో పాల్గొని అష్ట గ్రామ పేరును, సంఘం ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో నిలబెట్టినందుకు స్వాతిని అభినందిస్తూ భవిష్యత్తులో ఆమెకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని మోస్రా మండలం చింతకుంట గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఉమ్మడి మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్తిమీరకర్ లక్ష్మణ్, చింతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గుడిపల్లి గంగారెడ్డి తో కలిసి ప్రారంభించారు సహకార సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు తక్కువ ధరకు దళారులకు అమ్మి మోసపోవద్దని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్తిమీర కార్ లక్ష్మణ్ చింతకుంట సొసైటీ చైర్మన్ గంగారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ చెన్నూరు నారాయణరెడ్డి మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడిపల్లి కిషన్ రెడ్డి, డైరెక్టర్లు గజ్జి నారాయణ, దెబ్బడి గంగాధర్, బోరిగం సాయిలు, అంబాయిగారి పోతిరెడ్డి, మల్లారపు నాను, ఓ బి సి జిల్లా కార్యదర్శి అశోక్, సీఈఓ ఎండి ఆరిఫ్, రైతులు వెంకట్ రెడ్డి, నర్సారెడ్డి, సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుడ్రైనేజి పనుల ప్రొసీడింగ్ కాపీలు అందజేత



**చట్టం, ముధోల్ :** శ్రీపశుపతినాథ్ ఆలయము నుండి ప్రధాన రోడ్డు వరకు పదిహేను లక్షల వ్యయంతో సీసీ రోడ్డుడ్రైనేజి పనులకు ప్రొసీడింగ్ కాపీలు వచ్చాయని ముధోల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి తెలిపారు. గ్రామంలోని అంతర్గత రోడ్డులను అభివృద్ధి చేయాలనే ఉద్యేశ్యంతో ముధోల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి నారాయణ రావు పటేల్ చొరవతో మంత్రి సీతక్క నిధులను విడుదలకు సహకరించందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రొసీడింగ్ కాపీను గ్రామాభివృద్ధి కమిటికు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బెజ్జంకి ముత్యం రెడ్డి, నాయకులు పోతన్న యాదవ్, నజీమ్, గ్రామాభివృద్ధి ఉపాధ్యక్షులు పల్లె నాగేష్, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి సేవలు ప్రశంసనీయం




**చట్టం, భైంసా :** పేద ప్రజలకు ఆధునిక వైద్యాన్ని అతిచెరువుగా అందిస్తున్న ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ ప్రమోద్ చందర్ రెడ్డి సేవలు ప్రశంసనీయమని నిర్మల్ జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కొనియాడింది, వారి సేవలను గాను డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డిని ఘనంగా సోమవారం సన్మానించిన సందర్భంగా జిల్లా నాయకులు వారి సేవలను కొనియాడారు. సొంత లాభం ఆశించకుండా పేద ప్రజలకు అతి తక్కువ ధరకే వైద్యాన్ని అందిస్తూ సామాజిక సేవలో సైతం పాల్గొంటున్న డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి రాబోయే రోజుల్లో మరింత సేవలందించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోశెట్టి, భైంసా డివిజన్ అధ్యక్షులు మోహన్, జిల్లా కార్యదర్శి గంధం పోశెట్టి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ యాదవ్, కుబీర్ మండల అధ్యక్షులు శంకర్, జిల్లా ముఖ్య సలహాదారులు మన్నె గంగాధర్, కుబీర్ మండల నాయకులు దత్తు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్




**చట్టం, నిర్మల్ ప్రతినిధి:** ఈ రోజు నిర్మల్ జిల్లా లోని మరోతి ఫంక్షన్ హాల్ లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు మరియు ముధోల్ *నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణ్ రావు పటేల్ ఆదేశానుసారంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముధోల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్లాక్ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చేంద్రే ముత్యం రెడ్డి సుదర్శన్ . మరియు చంద్రకాంత్ రమేష్ జేడీ రామ్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గోవా, మహారాష్ట్ర, కేరళ తదితర రాష్ట్రాల నుంచి 240 వైద్యులు, 50 మొదటి సంవత్సర ఎంబీబీఎస్ స్టూడెంట్స్ పాల్గొనడం విశేషంగా పేర్కొన్నారు.

విజిలెన్స్, ఎన్‌డీఎస్‌ఏ నివేదికలివ్వండి

## ప్రభుత్వానికి కాళేశ్వరం కమిషన్ లేఖ

**చట్టం హైదరాబాద్:** మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల నిర్మాణంలో లోపాలపై విజిలెన్స్ విచారణ, ఎన్‌డీఎస్‌ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) సమర్పించిన నివేదికలను అందివ్వాలని ప్రభుత్వాన్ని కాళేశ్వరం కమిషన్ ఆదేశించింది. ఈ మేరకు సర్కారుకు తాజాగా లేఖ రాసింది. ఈ అంశంపై విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కాళేశ్వరం కమిషన్‌ను నియమించిన ఈ నేపథ్యంలో నివేదికలను అందివ్వాలని ప్రభుత్వానికి కమిషన్ ఆదేశించింది. వాటన్నింటినీ పరిశీలించి, నివేదికను సిద్ధం చేసేందుకు కమిషన్ సిద్ధమవుతున్నది.

# ఆహార నాడీవ్యవస్థల సమన్వయ ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన



**చట్టం మెదక్ ప్రతినిధి :** ఆరోగ్య సంరక్షణలో నిరంతర వృత్తి విద్య యొక్క ప్రాముఖ్యత (CPD) చదువుల మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్ర కుమార్ తెలిపారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో పిల్లి కోటల్ వైద్య కళాశాల నందు ఆహార నాడీవ్యవస్థల సమన్వయ ఆరోగ్య పరిరక్షణ చదువుల మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్ర మాట్లాడుతూ మెదక్ వైద్యశాలలో (శరీర ధర్మశాస్త్ర విభాగ) ఆచార్యులు ప్రొఫెసర్ డాక్టర్ ఆలూరి శాంత కుమారి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉంద్రజవరపు సుమంత్ పర్యవేక్షణలో మెదక్ వైద్య కళాశాలలో "ఆహార నాడీవ్యవస్థల సమన్వయ ఆరోగ్య పరిరక్షణ" "జీర్ణవ్యవస్థ మరియు కేంద్ర నాడీ గట్ మెదడు కనెక్షన్ యొక్క ఉద్దేశం సంబంధిత విషయాలపై చర్చించడం జరిగిందని తెలిపారు. చదువుల మహోత్సవ వేడుకలు: 50 వైద్యవిద్యార్థులకు చిత్రపట ప్రదర్శన పోటీ (పోస్టర్ ప్రెజెంటేషన్ కాంపిటీషన్) 12 గ్రూప్ కాంపిటేషన్, విద్యార్థిలకు మెడల్ బహూకరణ, పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్ బహూకరణ చేశామన్నారు, వైద్య విద్యార్థుల యాంకరింగ్, పాటలతో వైద్య కళాశాల ఆవరణ పరిఢవిల్లినది అని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ నీలి జయ, మెడికల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ రాజశేఖర్ బిపేట వారి సబ్జెక్టులో గెస్ట్ స్పీకర్ గా అద్భుతంగా వివరించడం జరిగింది అని తెలిపారు. ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.అనిత,శరీర ధర్మశాస్త్ర విభాగ అధిపతి, వైస్ ప్రిన్సిపాల్ అకడమిక్,వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రొఫెసర్ డాక్టర్ డి.ఎస్.మూర్తి, మైక్రోబయాలజీ విభాగం, వైస్ ప్రిన్సిపాల్ అకడమిక్, శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల, తిరుపతి వారి సబ్జెక్టులో విషయాలను వివరించడం జరిగిందన్నారు..పోస్టర్ ప్రెజెంటేషన్ కాంపిటీషన్ మొదటి బహుమతి గ్రహీత మొదటి సంవత్సర విద్యార్థి తౌఫిక్ ఉమర్ సైంటిఫిక్ వర్క్ షాప్ ఆరోగ్య పరిరక్షణ కై ఆహార పదార్థాల వినియోగం చేసి చూపించడం ఒక మైలురాయి. నిలిచింది అన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవలసిన పోషకాహారం గురించి చక్కటి అవగాహన కల్పించేందుకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. మెదక్ వైద్య కళాశాల ప్రారంభించిన ఆరు నెలల లోపు ఇటు వంటి అకాడమిక్ ప్రోగ్రాం జరగడం భారతదేశ వైద్య కళాశాల చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

## ఎంఎంటీఎస్ లో అత్యాచారయత్నం



- **మహిళల కోచ్‌లో యువతిపై రేప్ అటెంప్ట్**
- **తప్పించేందుకు రైలు నుంచి దూకిన బాధితురాలు**
- **పరిస్థితి విషమం మొదలు గాంధీ, తర్వాత యశోదాలో చికిత్స**

**హైదరాబాద్:** ఎంఎంటీఎస్ రైలు బోగీలో ఒంటరిగా ఉన్న యువతిపై ఓ యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడిన ఘటనలో బాధితురాలిని గాంధీ ఆస్పత్రి నుంచి సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆదేశించడంతో బీజేపీ నేతలు స్పందించి ఆమెను యశోద ఆసుపత్రికి తరలించారు.

**అసలేం జరిగిందంటే..**


అనంతపురం జిల్లాకు చెందిన యువతి మేడ్చల్‌లో ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తోంది. తన సెల్‌ఫోన్ మరమ్మతు కోసం సికింద్రాబాద్‌కు వెళ్లి పని ముగించుకొని ఎంఎంటీఎస్‌లో మేడ్చల్‌కు బయలుదేరింది. మహిళల కోచ్‌లో ఆమె ఎక్కింది. ఆ బోగీలో ఉన్న మరో ఇద్దరు మహిళలు అల్వాల్ స్టేషన్‌లో దిగిపోయారు. బోగీలో యువతి ఒక్కరే ఉండగా ఓ యువకుడు (25) ఆమెపై అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. అతడి నుంచి తప్పించుకునేందుకు బాధితురాలు రైలు నుంచి బయటకు దూకేసింది. కొంపల్లి సమీప ప్రాంతంలోని రైలు బ్రిడ్జి వద్ద కిందపడి గాయాలపాలైన ఆమెను గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బండి సంజయ్ మానసిక పరిస్థితి సరిగ్గా లేదు.. ఎమ్మెల్యే కేపీ వివేకానంద ధ్వజం



**చట్టం :** కేంద్రమంత్రి బండి సంజయ్ మా పార్టీ అధినేత కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. ఆధారాలు లేకుండా తీవ్ర ఆరోపణలు చేశారని మండిపడ్డారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే సంజయ్‌తో కలిసి మాట్లాడారు. బాధ్యత గల పదవిలో ఉండి కేసీఆర్ పట్ల చేసిన వ్యాఖ్యలను పార్టీతో పాటు తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. బీజేపీ అధ్యక్ష పదవి పోటీ నెలకొన్న నేపథ్యంలో ఆ పదవి దక్కించుకోవడం కోసమే బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారని కేపీ వివేకానంద ఆరోపించారు. హోంశాఖ సహాయ మంత్రిగా ఉండి ఈ వ్యాఖ్యలు చేయడం ఆ పదవిని కించపరిచేలా ఉందని అన్నారు. బండి సంజయ్ మానసిక పరిస్థితి సరిగా లేదని విమర్శించారు. కేంద్ర మంత్రిగా ఉండి ఆయన చేస్తున్న ఈ వ్యాఖ్యలు దేశ గౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని అన్నారు. బండి సంజయ్‌కి దమ్ముంటే హైదరాబాద్‌కు ఒక నేషనల్ పార్క్ తీసుకురావాలని.. తెలంగాణకు నిధులు తీసుకురావాలని సూచించారు. ఆ దమ్ము, ఆ ధైర్యం లేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. రెచ్చగొట్టే మాటలతో రాజకీయాలు చేయాలని బండి సంజయ్ చూస్తున్నారని కేపీ వివేకానంద మండిపడ్డారు. ఇప్పటికైనా ఇలాంటి నాయకులను ప్రధాని మోదీ బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ వ్యాఖ్యలు సిగ్గుచేటు అని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు. బండి సంజయ్ వ్యాఖ్యలు కరీంనగర్ ప్రజలు సిగ్గుపడేలా ఉన్నాయని అన్నారు. కరీంనగర్‌కు గాని రాష్ట్రానికి గాని రావాల్సిన నిధుల కోసం ప్రయత్నించాలి.. తప్ప ఇలాంటి చిల్లర వ్యాఖ్యలతో మీ పదవిని కించపరచకండని హితవుపలికారు. చిల్లర వ్యాఖ్యలతో చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని బండి సంజయ్‌కు సూచించారు.

## ప్రజాస్వామ్య గొంతుక ఉస్మానియాపై నిర్బంధం విధించడం ఎవరివల్ల కాదు : ప్రొఫెసర్ హరగోపాల్




**చట్టం :** ఉస్మానియా యూనివర్సిటీ: ప్రజాస్వామ్య గొంతుక ఉస్మానియా యూనివర్సిటీపై నిర్బంధం విధించడం ఎవరివల్లనూ కాదని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. తక్షణమే సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఓయూలో ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాలలోని పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ సెమినార్ హాల్లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, విద్యార్థి సంఘాల నేతలు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. యూనివర్సిటీలు భావ సంఘర్షణకు నిలయాలుగా ఉండాలని అన్నారు. యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించకుండా నిరోధిస్తూ సర్క్యులర్ జారీ చేసి ఆంక్షలు విధించమంటే సమాజాభివృద్ధిని అడ్డుకోవడమేనని అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీలలో ప్రొఫెసర్లు, విద్యార్థులు తమ న్యాయమైన ఆకాంక్షలను చెప్పుకోవడానికి ఒక ప్రజాస్వామ్య వేదిక ఉండాలని ఆకాంక్షించారు. అలాంటప్పుడే యూనివర్సిటీలు సమాజాభివృద్ధికి మార్గదర్శకం అవుతాయని ఆ వైపు కృషి చేయాల్సిన అవసరం పాలకవర్గాలపై ఉన్నదని వివరించారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ.. యూనివర్సిటీ యాజమాన్యం న్యాయబద్ధంగా పోరాడుతున్న విద్యార్థి సంఘాలను వారి కార్యకలాపాలను అడ్డుకోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని అన్నారు.

## శంకరపట్నం మండల జర్నలిస్ట్ యూనియన్ ఎన్నిక



**చట్టం:శంకరపట్నం :** శంకరపట్నం మండలం కేశవపట్నం పరిధిలోని ఓ వేడుక మందిరంలో సోమవారం టియుడబ్ల్యూజే జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొరిమి వెంకటస్వామి ఆధ్వర్యంలో మండల జర్నలిస్టు యూనియన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గోపు శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులుగా కోరెం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నేరెళ్ల సంతోష్,, తాళ్ల పెల్లి సాగర్, పల్లె స్వరూప, ప్రధాన కార్యదర్శి బూర్ల వెంకటేష్,సంయుక్త కార్యదర్శి కత్తెరమల్ల కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చింతం వెంకటేష్ అధికార ప్రతినిధులు బక్కి ప్రణదీప్,గరిగే రంజిత్ ,కోశాధికారి గొర్ల అనిల్ ప్రచార కార్యదర్శి తుమ్మ సుధాకర్, కార్యవర్గ సభ్యులుగా దేవునూరి రాకేష్,ఎలకపల్లి సుధీర్, కాటం సంపత్ రెడ్డి, బక్కి అనిత్, పెద్ది గట్టయ్య, తాల్ల సురేష్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల జర్నలిస్ట్ యూనియన్ కమిటీ సభ్యులను మండల మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సేవ సంస్థ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## సమృద్ధిగా వరి పంట సాగు : కలెక్టర్



**చట్టం, మెదక్ ప్రతినిది :** జిల్లాలో వరి పంటకు సాగునీరు సమృద్ధిగా అందుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కుల్చారం మండలం వరి తుంగల గ్రామం, కౌడిపల్లి మండలం దేవులపల్లి గ్రామాలలో రైతులు పండించిన వరి పంట పొలాలను కలెక్టర్ పరిశీలించారు. దేవులపల్లి గ్రామం జంగం రమేష్ రెండు ఎకరాల వరి పంటను, వరి తుంగల గ్రామం ముత్యం గారి నరసింహులు 03 ఎకరాల వరి పంటను కలెక్టర్ పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ పంట కోతకు వచ్చేందుకు పట్టేకాలం, సాగునీరు పొదుపుగా వాడే పద్ధతి, వరి పంటకు ఇంకా ఎన్ని తడుల అవసరం, గత సంవత్సరం వరి పంట సాగు వివరాలు, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు. రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 02 లక్షల ఎకరాలు వరి సాగు చేయడం జరిగిందని ఇరిగేషన్ ద్వారా రైతులు వేసిన వరి పంట సమృద్ధిగా సాగునీరు అందుతుందన్నారు. వ్యవసాయ అధికారుల ద్వారా రైతుల పండించిన పంటలపై ఎప్పటికప్పుడు తగిన సలహాలు చూసిన అందిస్తూ రక్షణా చర్యలు చేపడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కంట్రీమెట్ తపంచాను సీజ్ చేసిన రాయికల్ పోలీసులు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం ఉత్తరప్రదేశ్ కు చెందిన పవన్, సునీల్ అనే ఇద్దరు వ్యక్తులు చింతలూరు గ్రామ పరిధిలో బషీర్ పల్లెలో నివాసం ఉంటూ కూలీపని చేసుకుని బ్రతుకుతున్నారు వారు కొద్దిరోజుల క్రితం ఉత్తరప్రదేశ్ నుండి అక్రమంగా ఒక కంట్రీమెట్ తపంచా తీసుకోని వచ్చి అట్టి తపంచాను రహస్యంగా ఎవరికైనా అమ్మమని పవన్ కు సునీల్ అప్పగించాగా సోమవారం పవన్ రామాజీపేట్ గ్రామంలో తపంచాను అమ్మడానికి ప్రయత్నించాగా గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో పవన్ ను పట్టుకొని అతని వద్ద అక్రమంగా కలిగిఉన్న ఓక కంట్రిమెట్ తపంచా ఓక లైవ్ రౌండ్ ను సీజ్ చేసినట్లు రాయికల్ సబ్ ఇన్స్పెక్టర్ సీహెచ్ సుధీర్ రావు తెలిపారు.

## బండి సంజయ్ మీద చర్యలు తీసుకోండి.. పోలీసులకు బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు



**చట్టం:** బంజారాహిల్స్బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ దొంగ నోట్లు ముద్రించి ఎన్నికల్లో పంచాడంటూ కేంద్రం మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రావణ్‌తో పాటు పలువురు నేతలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కిషోర్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ ఆదివారం బీజేపీ ఆఫీసులో మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్‌ను ఉద్దేశించి బీదర్‌లో దొంగ నోట్లు ప్రింటింగ్ చేసే మిషన్ ఉందంటూ చేసిన ఆరోపణలు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచేలా ఉన్నాయన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని కోరారు. తాను కేంద్రమంత్రి అనే విషయం మర్చిపోయి ఎలాంటి అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న బండి సంజయ్ తీరు సిగ్గుచేటు అన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM